పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 176 | శుక్రవారం 10-4-2026 | పేజీలు 12 | వెల 5/-



## మహిళా బిల్లుపై కేంద్రం ఏకపక్ష నిర్ణయం: కవిత

**హైదరాబాద్, ఏప్రిల్ 9 :మీడియా టుడే** కేంద్ర కేబినేట్ ఏకపక్ష నిర్ణయంతో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనతో మహిళా బిల్లును ముడిపెట్టడం మహిళలకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా, 2027లో జరగబోయే జనగణన తర్వాతే మహిళా రిజర్వేషన్లు ప్రకటించాలని గురువారం విడుదల చేసిన ఓ వీడియో సందేశంలో డిమాండ్ చేశారు. ఈసారి జనగణనలో బీసీల లెక్కలు తేలిన తర్వాతే బీసీ మహిళలకు రిజర్వేషన్లలో ప్రత్యేక సబ్ కోటా కల్పించాలని స్పష్టం చేశారు. కొన్నిరోజుల్లో ఈ బిల్లుమీద చర్చ పెడతామని కేంద్రం చెబుతోందని, ఈ నేపథ్యంలో తక్షణమే అన్ని పార్టీలకు బిల్లు ప్రతులను అందజేయాలని కోరారు.



- కొన్ని వర్గాలనే అనుమతిస్తే హిందూమతానికి నష్టం
- సమాజంలో చీలికలు వస్తాయి
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- 1957 నాటి కేసులో తీర్పును ప్రస్తావించిన జస్టిస్ నాగరత్న

## ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం

# ఉండాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: మీడియా టుడే**
ఆలయాలు, మఠాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని, కొన్ని వర్గాలకే అనుమతి ఇచ్చి మరికొన్ని వర్గాలను నిరాకరించటం వల్ల హిందూమతంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, సమాజంలో చీలికలు వస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. శబరిమలతోపాటు దేశంలోని కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశంపై ఉన్న ఆంక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్ల మీద 9 మంది సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణను గురువారం కొనసాగించింది. అయ్యప్ప సేవా సమాజం, నాయర్ సేవా సమాజం, క్షేత్ర సంరక్షణసమితి తరఫున సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. కొన్నివర్గాల కోసం ఉన్న ఆలయాలు ఆ వర్గాలకే అనుమతి ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఏ ఆలయంలోనైనా, మఠం లోనైనా ఏదో ఒక వర్గానికే అనుమతి ఉందని, ఇతరులకు లేదని, ఇది ఆ ఆలయం, మఠం సం ప్రదాయంలో భాగమ ని ఎవరైనా చెబితే అది హిందూ మతానికి మంచిది కాదు. అనుమతి ఉన్న ఆ ప్రత్యేక వర్గానికి కూడా ఇది నష్టదాయకంగా పరిణమిస్తుంది' అని తెలిపారు. 1957లో 'వెంకటరమణ దేవరు, మైసూరు రాష్ట్రం' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ నాగరత్న ప్రస్తావించారు. కర్ణాటకలోని వెంకటరమణ దేవరు ఆలయంలోకి గౌడ సారస్వత బ్రాహ్మణులకు తప్ప ఇతరులెవరికీ అనుమతి ఉండేది కాదు. ఈ ఆచారాన్ని సుప్రీంకోర్టు పక్కనపెట్టి హిందువులు అందరికీ ప్రవేశం కల్పిస్తూ నాడు తీర్పు చెప్పింది. దీనిని గుర్తు చేస్తూ, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. ఈ అభిప్రాయంతో జస్టిస్ అరవింద్‌కుమార్ ఏకీభవించారు.

**స్త్రీ దేవతలకు మగవాళ్లు భక్తులు..**
కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు కొనసాగించారు. దేశంలో కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశం లేనట్లుగానే.. మరికొన్ని ఆలయాల్లో పురుషులకు కూడా ప్రవేశం ఉండదని, ఉన్నా కూడా ఆంక్షలతో కూడిన అనుమతి మాత్రమే ఉంటుందని.. ఇవన్నీ విశ్వాసాలు, ఆచారాల్లో భాగమేగానీ.. లింగ వివక్షకు సంబంధించినవి కావన్నారు. అందువల్లే, ఈ అంశం న్యాయసమీక్ష కిందికి రాదని స్పష్టం చేశారు. పురుషులను అనుమతించని, ఆంక్షలతో మాత్రమే అనుమతించే ఆలయాల గురించి చెబుతూ.. కేరళలోని అట్టుకల్ భగవతి, చక్కులతుకవు, కొట్టన్‌కులంగర శ్రీదేవి ఆలయాలు, పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయం, కన్యాకుమారిలోని భాగవతి అమ్మన్ ఆలయం, బిహార్ ముజఫర్‌పూర్‌లోని మాతా ఆలయం, అసోంలోని కామరూప కామాఖ్య ఆలయాల్లో అమలవుతున్న సంప్రదాయాలను వివరించారు. హిందూమతం మహిళలకు పురుషులతో సమానస్థాయి మాత్ర మే కాదు.. అంతకంటే గౌరవనీయమైన స్థానం ఇచ్చిందని, చారిత్రకపూర్వ కాలం నుంచి కూడా స్త్రీత్వాన్ని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు. స్త్రీ దేవతల్ని పూజించి, వారికి పురుషులు కూడా భక్తులుగా మారే సంప్రదాయం హిందూమతంలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు.

## రేపటి నుంచి 'వాహన్'లోనే ఆర్‌సీల జారీ



**హైదరాబాద్, ఏప్రిల్ 9 : మీడియా టుడే**
వాహన్ పోర్టల్ సేవల విస్తరణలో భాగంగా శనివారం నుంచి వాహన శాశ్వత రిజిస్ట్రేషన్(ఆర్‌సీ)లను ఆన్‌లైన్‌లోనే జారీ చేయనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'వాహన్' పోర్టల్‌లో తెలంగాణ చేరిన తర్వాత నుంచీ తాత్కాలిక రిజిస్ట్రేషన్లు(టీఆర్‌లు) మాత్రమే చేస్తున్నారు. వాణిజ్య వాహనాలు కాకుండా ఇతర ఏ వాహనమైనా గత మార్చి 23 నుంచి సదరు వాహన డీలర్ వద్దే తాత్కాలిక రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు వెయ్యి మంది డీలర్లకు శిక్షణ అందించారు. దాదాపు 33 వేల వాహనాలకు టీఆర్ నంబర్లు కేటాయించారు. వాహనదారులకు మెరుగైన సేవలు అందించే క్రమంలో ఇక నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియ సైతం 'వాహన్' ద్వారానే చేపట్టనున్నారు. వాహనదారులు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ), డ్రైవింగ్ లైసెన్స్(డీఎల్)లను ఛ్బా ఏ్ప ఝ కృటజీభ్చిబ్ని? యాప్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. రవాణా శాఖకు సంబంధించి మరిన్ని అదనపు సేవలను దశలవారీగా యాప్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. "వాహన్ పోర్టల్ ఆధారిత రిజిస్ట్రేషన్ అమలు రవాణా శాఖలో డిజిటల్ మార్పునకు ఒక ముఖ్యమైన అడుగు. ఇది పారదర్శకతను పెంచి, పౌరులకు సులభమైన సేవలను అందిస్తుంది" అని రవాణా శాఖ ఉన్నతాధికారి తెలిపారు.



# లెబనాన్‌తో పీటముడి!


**ఇజ్రాయెల్ తీరుతో కాల్పుల విరమణ సంక్లిష్టం**
**లెబనాన్‌పై దాడులు కాల్పుల విరమణ ఉల్లంఘనే**
**ఆ దేశంపై వెంటనే దాడులను నిలిపివేయాలి: ఇరాన్**
**ఆపకుంటే సీజ్‌ఫైర్ చర్చల్ని బహిష్కరిస్తామని హెచ్చరిక**
**లెబనాన్‌తో ప్రత్యక్ష చర్చలకు ఏర్పాట్లు: నెతన్యాహు**
**గురువారం కూడా ఉధృతంగా దాడులు.. 17 మంది మృతి**
**హెజ్బొల్లా చీఫ్ నయీమ్ కసేమ్ మేనల్లుడు మృతి**

**టెహ్రాన్, ఏప్రిల్ 9: మీడియా టుడే**
పశ్చిమాసియాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ తీరుతో పీటముడి పడింది. అటు కాల్పుల విరమణ ప్రకటన రాగానే.. ఇటు లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరింత ఉధృతంగా దాడులు చేయడం పరిస్థితిని సంక్లిష్టంగా మార్చింది. లెబనాన్‌పై దాడులు వెంటనే ఆపాలంటూ హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మళ్లీ మూసేయడం.. అవసరమైతే మళ్లీ దాడులకు దిగుతామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించడం, కాల్పుల విరమణ ప్రతిపాదనల్లో 'లెబనాన్' అంశమే లేదని అమెరికా చెబుతుండటం వంటి పరిణామాలు ఆందోళన రేపుతున్నాయి. చర్చల మధ్యవర్తి పాకిస్థాన్ కూడా గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నా.. ఇజ్రాయెల్ వెనక్కి తగ్గలేదు. గురువారం కూడా దాడులు కొనసాగించింది. తమ దాడుల్లో హెజ్బొల్లా చీఫ్ నయీమ్ కసేమ్ మేనల్లుడు, ఆ సంస్థ కార్యదర్శి అలీ యూసఫ్ హర్షి మృతిచెందినట్టు ప్రకటించింది. లెబనాన్‌పై గురువారం తెల్లవారుజామున, తిరిగి సాయంత్రం ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడులకు దిగింది. దక్షిణ లెబనాన్‌లోని అల్ జ్రరియే ప్రాంతంలో, టైర్ నగరంలో జరిగిన దాడుల్లో 17 మంది మృతిచెందారు. బీరూట్, బింట్ జబేల్, మర్జాయౌన్, బెక్కా వ్యాలీ ప్రాంతాల్లోనూ ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. టైర్ నగరంలో వంతెన ధ్వంసమైంది. బింట్ జబేల్ పట్టణం సమీపంలో హెజ్బొల్లాకు, ఇజ్రాయెల్ సైన్యానికి మధ్య ఉధృతంగా పోరాటం జరుగుతోంది. కీలకమైన ఈ పట్టణాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఇజ్రాయెల్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు గురువారం ఉత్తర ఇజ్రాయెల్‌లోని కిర్యత్ షిమోనా, గలిలీతోపాటు పలు పట్టణాలను లక్ష్యంగా చేసుకుని హెజ్బొల్లా రాకెట్లు ప్రయోగించిందని ఇజ్రాయెల్ తెలిపింది. పలుచోట్ల పేలుళ్లు జరిగాయని తెలిపింది.

మిగతా 2లో...

# రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలతో ఆటలొద్దు

**ఉద్యోగ విరమణ చేసిన వాళ్లు అడుగుతోంది.. వారి సొమ్మే**
**ఒక్కో రిటైర్డ్ ఉద్యోగికి చేసిన చెల్లింపులపై నివేదిక ఇవ్వండి**
**రాష్ట్ర ఆర్థిక శాఖకు హైకోర్టు ఆదేశాలు**
**737 పిటిషన్లలోని 4,000 మందికి చెల్లింపులు చేశామన్న ప్రభుత్వం**
**జూన్ 10లోగా మిగిలిన వారికి 'బెనిఫిట్స్' ఇచ్చేయాలన్న న్యాయస్థానం**



**హైదరాబాద్, ఏప్రిల్ 9 మీడియా టుడే**
విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని రాష్ట్ర ఆర్థిక శాఖను హైకోర్టు హెచ్చరించింది. విశ్రాంత ఉద్యోగులు చాలా సున్నితంగా ఉంటారని, వాళ్లు ప్రభుత్వ సొమ్ము అడగడం లేదని, వారికి సంబంధించిన రిటైర్‌మెంట్ ప్రయోజనాల బకాయిలనే అడుగుతున్నారని వ్యాఖ్యానించింది. సర్వీసులో ఉన్న ఉద్యోగుల వేతనాలు నిలిపేసినా ఒకటి రెండుసార్లు ప్రభుత్వానికి అవకాశమిస్తాం కానీ.. రిటైర్డ్ ఉద్యోగుల విషయంలో సహించేది లేదని స్పష్టం చేసింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని గురువారం నాటి విచారణ జాబితాలో 754 పిటిషన్లు ఉన్నాయని.. అందులో ఒక్కో పిటిషన్‌లో ఒకటి నుంచి పది మంది పిటిషనర్లుగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఒక్కో పిటిషన్ వారీగా ఎవరెవరికి ? ఎంత ? బకాయిలు చెల్లించారో వివరిస్తూ అమలు నివేదికను సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. విచారణను జూన్ 10కి వాయిదా వేస్తున్నామని.. అప్పటివరకు తమకు బకాయిలు రాలేదని ఏ ఒక్కరూ చెప్పకూడదని తెలిపింది. ఈ ఆదేశాలు అమలు కాకపోతే ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తమ ఎదుట ప్రత్యక్షంగా హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తమకు రావాల్సిన రిటైర్‌మెంట్ ప్రయోజనాలను ప్రభుత్వం చెల్లించడం లేదంటూ వివిధ శాఖల నుంచి రిటైర్ అయిన పోలీసులు, టీచర్లు, ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. వీటిపై గతంలో విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం.. ఏప్రిల్ 9 నాటికి మొత్తం బకాయిలు చెల్లించాలని, లేకపోతే ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ప్రత్యక్షంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా గురువారం ఈ పిటిషన్లు మళ్లీ విచారణకు వచ్చాయి.ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. గురువారం నాటి విచారణ జాబితాలో మొత్తం 754 పిటిషన్లు ఉన్నాయని.. ఇందులో 737 పిటిషన్లలో ఉన్న దాదాపు 4 వేల మందికి చెల్లించామన్నారు. టోకెన్ నెంబర్ల విషయంలో సాంకేతిక సమస్యలున్న 400 మందికి మాత్రమే నిధులు విడుదల కాలేదని తెలిపారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేశామన్నారు. బకాయిలు విడుదలైన నేపథ్యంలో చాలామంది పిటిషనర్లకు చెందిన న్యాయవాదులు ప్రస్తుత విచారణకు హాజరు కాలేదని.. కొంతమంది న్యాయవాదులే ఉన్న విషయాన్ని గమనించాలని కోరారు. కొంతమంది న్యాయవాదులు బకాయిలు వచ్చాయో? లేదో? తమ క్లయింట్లను కనుక్కోలేదని పేర్కొన్నారు. ఈ వాదనలను పిటిషనర్ల న్యాయవాదులు వ్యతిరేకించారు. క్లయింట్లతో మాట్లాడామని.. నిధులు రాలేదని.. ప్రస్తుతం విచారణ జాబితాలో 754 పిటిషన్లలో కేవలం 221 పిటిషన్లలో మాత్రమే బకాయిలు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ఈ వాదనను ప్రభుత్వ న్యాయవాది వ్యతిరేకించారు. తన వద్ద ట్రెజరీ విభాగం అందజేసిన నివేదిక ఉందని, కావాలంటే తనిఖీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. కొంతమందికి ఇంకా రిటైర్‌మెంట్ ప్రయోజనాల బకాయిలు రాలేదు.. అంటున్నారు కాబట్టి.. 221 పిటిషన్లు పోగా మిగిలిన పిటిషన్లలో కేసుల వారీగా చెల్లింపుల వివరాలతో అమలు నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ 10 నాటికి మొత్తం పిటిషనర్ల అందరి బకాయిలు క్లియర్ కావాల్సిందే అని పేర్కొంది.

## రేపు ఇంటర్ ఫలితాలు!



**హైదరాబాద్, ఏప్రిల్ 9: మీడియా టుడే**
ఇంటర్ పరీక్షా ఫలితాలు శనివారం విడుదలయ్యే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 25న ప్రారంభమైన ఈ పరీక్షలు మార్చి 18తో ముగిశాయి. సమాధాన పత్రాల మూల్యాంకనం గతనెలాఖరులోనే పూర్తయింది. అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణులై కేవలం ఒక సబ్జెక్టులో ఒకటి రెండు మార్కులతో ఫెయిలైన విద్యార్థుల సమాధానపత్రాలను ఈసారి మళ్లీ మూల్యాంకనం చేశారు. ఈ ప్రక్రియ కూడా ఇటీవలే ముగిసింది. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి తీసుకుని ఫలితాలను ఈనెల 11న విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈసారి ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,97,075 మంది హాజరయ్యారు. వీరిలో 4,89,126 మంది ప్రథమ సంవత్సరం, 5,07,949 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు.

## రోహిత్‌రెడ్డి బ్యాంకు ఖాతాలపై ఆరా!

**శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 9 మీడియా టుడే**




మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్, కాల్పుల కేసులోని నిందితులు పైలట్ రోహిత్‌రెడ్డి, రితేశ్‌రెడ్డి, నమిత్ శర్మలను మూడో సారి కస్టడీకి తీసుకున్న సిట్ అధికారులు గురువారం పలు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రోహిత్‌రెడ్డి బ్యాంకు ఖాతాలు, డ్రగ్స్ ముఠాలతో సంబంధాలు, ఆయనకున్న బ్యాంకు అకౌంట్లు, దుబాయ్‌లో ఉన్న డ్రగ్స్ ముఠాలతో సంబంధాలు, ఎన్ని రోజుల నుంచి డ్రగ్స్ దందా నడుస్తోందనే అంశాలపై సిట్ అధికారులు విచారించినట్లు తెలిసింది. గురువారం ఉదయం నుంచి డీసీపీ యోగేశ్ గౌతమ్, శిరీష ఆధ్వర్యంలో విచారణ జరిగింది.

# కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి



హైదరాబాద్ /సామాజిక తెలంగాణ బ్యూరో/ఏప్రిల్ 09
కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జర్నలిస్టుల పెద్దన్న విరహత్ అలీ ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి ని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కలసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విరహతలన్న కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి సాధక బాధలను ప్రెస్ అకాడమీ చైర్మన్ కి వివరించారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ జేఏసీ కన్వీనర్లు బి నరసింహ చారి డా పొదిల వెంకట్ విద్యాసాగర్ పాషా మహేష్ కుమార్ ఉపాధ్యాయ రంజిత్ జర్నలిస్టులు వార్తల సేకరణలో పడుతున్న ఇబ్బందులను ఛానల్ ప్రసారమవుతున్న నెట్వర్క్ ఆపరేటర్ల నుండి వస్తున్న ఆర్థిక ఇబ్బందులను ఆయనకు వివరించారు. రాష్ట్రస్థాయిలో 12 మందికి జిల్లా స్థాయిలో నలుగురికి చొప్పున పాత పద్ధతితోనే విలేకరులకు అక్రిడేషన్స్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి కేబుల్ టీవీ ఛానల్ జర్నలిస్టుల సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని జెఏసి నాయకులు తెలిపారు.



TELANGANA CABLE TV JOINT ACTION COMMITTEE (JAC)
Office: H.No : 1-8-588/31/15, RTC Kalayana Mantapam Backside, Acchai Nagar, Baghlingampally, Hyderabad, T.G - 500044

Advisor: Pasham Yadagiri Cell: 7207208631 | Co-Ordinator: B. Narsimha Chary Cell: 7013689916 | Convenor: Dr. MD. Yasif Pasha Cell: 8985949424 | Convenor: Podulla Venkat Cell: 9133399979 | Convenor: Dr. Barigala Shiva Cell: 9550655202

తేది: 09-04-2026

గౌ॥ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి,
చైర్మన్, తెలంగాణ మీడియా అకాడమీ మరియు తెలంగాణ రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ,
హైదరాబాద్ గారికి,

విషయం: కేబుల్ టీవీ న్యూస్ ఛానెల్స్ నిర్వాహకుల సమస్యల గురించి

డియర్ సార్,
మేము తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ టీవీ న్యూస్ చానెల్స్ నిర్వహిస్తూ ప్రభుత్వ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్నాము. మేము ఎన్నో సమస్యల మధ్య న్యూస్ చానెల్స్ నిర్వహిస్తున్నాము. శాటిలైట్ చానెల్స్‌కి ధీటుగా స్థానిక సమాచారం, ప్రభుత్వ పథకాల ప్రచారం, సామాజిక అంశాలపై ఎన్నో కథనాలను ప్రసారం చేస్తున్నాము. అయినప్పటికీ మా సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తున్నాము. ఇప్పటికైనా మీరు మా డిమాండ్‌లను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము.

మా డిమాండ్లు :

1. కేబుల్ టీవీ చానెల్స్‌లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.
2. కేబుల్ టీవీల ప్రసారాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర స్థాయి హోదా గల అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.
3. నెట్‌వర్క్ ఆధారంగా ప్రతి జిల్లాలో ఒక్కొక్క కేబుల్ టీవీకి ఆరు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.
4. ప్రభుత్వం తరపున విడుదలయ్యే ప్రకటనలను కేబుల్ టీవీ చానెల్స్‌కు కూడా కేటాయించాలి.
5. జిల్లాల్లో కేబుల్ టీవీ స్టూడియోలపై అమలులో ఉన్న నిబంధనలను తొలగించాలి.
6. కొత్తగా జారీ చేయనున్న జీవోలో, పాత జీవోలో ఉన్న అంశాలను పొందుపరచి అదనంగా కొత్త అక్రిడేషన్ కార్డులకు అవకాశం కల్పించాలి.
7. ప్రతి కేబుల్ టీవీకి అసెంబ్లీ పాసులు మంజూరు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి.
8. గుర్తింపు పొందిన ప్రతి కేబుల్ టీవీ ఛానల్ నెంబర్లను స్టేట్ పబ్లిసిటీ సెల్ గ్రూప్‌లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలి
9. ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలబడాలనే ఉన్నత లక్ష్యంతో కేబుల్ టీవీ న్యూస్ చానెల్స్ నిర్వహిస్తున్న మాకు, ఆయా యంఎస్ఓ నెట్‌వర్క్‌లలో చానెల్ ప్లేస్‌మెంట్‌ల కోసం ప్రతి ఏటా లక్షల రూపాయలు చెల్లించడం మోయలేని భారంగా మారింది. ఇందుకుగాను న్యూస్ కంటెంట్‌తో నిర్వహించే కేబుల్ టీవీ చానెల్స్‌కు రాష్ట్రంలోని అన్నీ యంఎస్ఓ నెట్‌వర్క్‌లలో ఎలాంటి రుసుము లేకుండా ప్లేస్‌మెంట్ కల్పించే విషయంలో ప్రభుత్వం చట్టం తీసుకురావాలని కోరుతున్నాము.

ధన్యవాదాలతో
కేబుల్ టీవీ జాయింట్ యాక్షన్ కమిటీ

# అయోధ్య వాసవీ సత్రం సేవలు తిరుపతిలో షురూ

**రూమ్స్ బుకింగ్ నెంబర్ : 9989 249 679**

**నూతన భవనంలో అధునాతన సౌకర్యాలు**

**ఫౌండర్ చైర్మన్ హరినాథ్ గుప్త బెలిదె**






హైదరాబాద్ : మీడియా టుడే
శ్రీ అయోధ్య వాసవీ ట్రస్ట్ వారి సత్రం సేవలను తిరుపతిలో ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి, శ్రీ సీతారాములు, తిరుమల శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ హరినాథ్ గుప్త బెలిదె మాట్లాడుతూ, తమ సత్రానికి వచ్చే యాత్రికులకు వసతి, భోజన, రవాణా ఏర్పాట్లతో పాటు శుచి, శుభ్రతలకు అధిక ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. గత ఏడాదికాలంగా అయోధ్యలో తెలుగు రాష్ట్రాలే కాకుండా దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన యాత్రికుల మన్ననలను పొందిన తమ సత్రం సేవలను, ప్రస్తుతం తిరుపతికి విస్తరించామని తెలిపారు. మొత్తం 18 పుణ్యక్షేత్రాల్లో సత్రాలు నెలకొల్పి, దక్షిణాది రాష్ట్రాల యాత్రికులకు సేవలు అందేలా ప్రతిపాదనలు చేశామని చెప్పారు. అందులో భాగంగానే ఈరోజు తిరుపతిలో ప్రారంభమైందన్నారు. త్వరలో అరుణాచలం, వారణాసి, నైమిశారణ్యం లలో కూడా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్రాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. తిరుపతిలో అధునాతన సౌకర్యాలతో, విశాలమైన 55 ఏసి గదులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరో రెండు,మూడు నెలల్లో మరో 45 గదులు సిద్ధమవుతాయని హరినాథ్ గుప్త వివరించారు. ఫోన్ నెంబర్ 9989 249 679 ద్వారా గదులు బుక్ చేసుకోవచ్చని ఆయన కోరారు. ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ హరినాథ్ గుప్త బెలిదె, అశ్విని దంపతులు పూజాదికాలు నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండా వెంకటేష్ గుప్త, సత్యనారాయణ గుప్త దంపతులు, విజయ్ మహేష్, నగేష్ కుమార్, వెంకటసుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇదీ జగ'నిజం'!

**- మంత్రి అచ్చెన్నాయుడు**

**ఆయన గురించి జనమంతా తెలుసుకోవాలి**

**నాన్న, చిన్నాన్న మరణాల 'తొలి లబ్ధిదారు'**

**వైఎస్ జగన్‌పై విరుచుకుపడ్డ మంత్రి అచ్చెన్న**



**అమరావతి, ఏప్రిల్ 9**
వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంలో ఏకైక లబ్ధిదారుడు ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని వాళ్ల పార్టీలో ముఖ్యనేత బొత్స సత్యనారాయణ అప్పట్లో అనుమానాలు వ్యక్తం చేశారని గుర్తుచేశారు. 'ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే ఏదైనా చేస్తాడు. పదవి కోసం తండ్రినైనా, బాబాయ్‌నైనా, తల్లినైనా, చెల్లినైనా, చివరికి పార్టీ వాళ్లనైనా ఏదైనా చేయడానికి వెనుకాడడు. అలాంటి వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి' అని ధ్వజమెత్తారు. ఒక వ్యక్తి ప్రవర్తన వల్ల కుటుంబాలు ఏ విధంగా చెడిపోతాయో.. సమాజం ఏ విధంగా విధ్వంసానికి గురవుతుందో.. ప్రాంతాలు, కులాల మధ్య ఎలాంటి విభేదాలు వస్తాయో.. వీటన్నింటికీ మించి పదవీ కాంక్షతో ఎన్ని అకృత్యాలకు పాల్పడతారో చెప్పేందుకు ఉత్తమ ఉదాహరణ జగనే అని అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో అచ్చెన్న మీడియాతో మాట్లాడారు. "నా మాటలు అందరూ వినాలి. జగన్ మీడియా కూడా లైవ్ ఇవ్వాలి. వాస్తవాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఓ మంత్రిగా కన్నా.. ఈ రాష్ట్రంలో పుట్టిన ఒక పౌరుడిగా నాపై ఉంది. 2019 ఎన్నికల్లో ఒక్క చాన్స్ అని జగన్ అధికారంలోకి వచ్చి ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా విధ్వంసానికి గురి చేశాడో.. వ్యవస్థలన్నింటినీ ఏ విధంగా భ్రష్టు పట్టించాడో.. 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే నిదర్శనం. 2024లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఎన్డీయేపై విశ్వాసంతో ప్రజలు కూటమికి అధికారాన్ని ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని దృష్టిలో ఉంచుకుని.. కేంద్ర ప్రభుత్వ సహాయ, సహకారాలతో సీఎం చంద్రబాబు వ్యవస్థలన్నీ గాడిన పెట్టి, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పుడు రాష్ట్రం మీద, తెలుగు ప్రజల మీద జగన్‌కు ఎందుకింత కక్షో సమాధానం చెప్పాలి. అమరావతే శాశ్వత రాజధాని అని చట్టం వచ్చాక కూడా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు" అని అన్నారు."నీకు(జగన్) అసలు నిలకడ ఉందా? సీఎం పదవి ఇవ్వలేదని కాంగ్రెస్ మీద పోరాటం చేశావ్. లక్ష కోట్లు దోచుకున్నావని కాంగ్రెస్ ప్రభుత్వం కేసు పెట్టి జైల్లో పెడితే.. జైలు నుంచి బయటకు రావటానికి సోనియాగాంధీ కాళ్లపై పడి, బెయిల్ తెచ్చుకున్నావ్ కదా? 2014లో రాష్ట్రం విడిపోయింది. రాష్ట్రానికి రాజధాని లేదు. రాజధానిపై అసెంబ్లీలో చర్చ జరిగితే.. గుంటూరు-విజయవాడ మధ్య అమరావతికి అంగీకారం చెప్పావు. 2019 ఎన్నికల్లో కూడా ఇదే చెప్పావు. అధికారంలోకి వచ్చాక అమరావతిని పక్కనపెట్టి, మూడు రాజధానులని మాటమార్చావు. రోజుకో మాట మాట్లాడే సైకో మాటకు విలువ లేదని మూడు ప్రాంతాల్లో కర్రు కాల్చి వాతపెట్టారు. రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతి అని మేం మాటిచ్చాం. అమరావతి శాశ్వతంగా రాష్ట్రానికి రాజధానిగా ఉండాలని చట్టబద్ధత కల్పించాం" అని చెప్పారు. "పార్లమెంట్‌లో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని పార్టీలు అమరావతికి మద్దతు పలికాయి. కానీ ఏకైక సైకో పార్టీ వైసీపీ వ్యతిరేకించింది. ఎన్డీయేకు, చంద్రబాబుకు మంచి పేరు రాకుండా, ప్రజల ఆలోచనను మార్చాలని జగన్ మావిగన్‌ను తెరపైకి తెచ్చారు. రాజధాని పేరిట అప్పుడు ప్రాంతాల మధ్య తగువులు పెట్టారు. ఇప్పుడు మూడు జిల్లాల మధ్య తగువులు పెడుతున్నారు. సైకో కాకపోతే ఏంటి ఈ పనులు? మావిగన్ అంటే.. ప్రతి ఒక్కరూ జగన్‌ను జోకర్‌లా చూస్తున్నారు. వేరే రాజకీయ పార్టీ కాదు.. అతని పార్టీ వాళ్లు, అతని చుట్టూ తిరిగిన వాళ్లు కూడా ఏంటీ పిచ్చెక్కిందా? అని అనుకుంటున్నారు. 151 సీట్ల నుంచి 11కి దించినా ఏ మార్పూ రాలేదు. వైసీపీలో పెద్దలు, పీసీసీ అధ్యక్షులుగా చేసిన వాళ్లు, పెద్దపెద్ద మంత్రి పదవులు చేసిన వాళ్లు.. మళ్లీ అధికారంలోకి వస్తే ఈ చట్టాన్ని మార్చేస్తాం అంటున్నారు. నిమిషానికో మాట.. గంటకో మాట.. అధికారం కోసం ఏదైనా మాట్లాడతారా? రాజధానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చవుతుందన్న జగన్‌కు తెలియకపోతే.. పాఠాలు చెప్తాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ఉత్తరాంధ్ర రాజధాని అని అన్నారు.. ఏం చేశారు? ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్తిబాబుకు మాట్లాడటానికి సిగ్గుండాలి. జగన్ మాటలు మార్చినట్టు.. మీరూ మాటలు మారుస్తారా? ఉత్తరాంధ్రలో 22 నెలల్లో ఏం చేశామో కాలికి గజ్జ కట్టుకుని తిరిగి చెబుతాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం చేసిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం వల్లే 2019లో పార్టీ ఓడిపోయింది.

# లెబనాన్‌తో..

(మొదటిపేజీ తరువాయి)

**లెబనాన్ ఆస్పత్రుల్లో మందుల కొరత**
కాగా, ఇజ్రాయెల్ ఉధృత దాడుల కారణంగా లెబనాన్ దక్షిణ ప్రాంతంలోని చాలా ఆస్పత్రుల్లో అత్యవసర, ప్రాణాధార మందులకు కొరత ఏర్పడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. దాడుల్లో గాయపడిన వారికి తగిన చికిత్సలు అందించలేని పరిస్థితి నెలకొందని.. బ్యాండేజీలు కూడా లేవని పేర్కొంది.

**ఒప్పందంలో 'లెబనాన్' కూడా ఉండాలి..**
పాకిస్థాన్‌లో జరిగే చర్చల్లో లెబనాన్ అంశంపై దాడుల నిలిపివేత అంశం కూడా ఉండేలా చూడాలని లెబనాన్ ప్రధాని నవాఫ్ సలామ్ గురువారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి కోసం పాక్ ప్రయత్నాలను ప్రశంసించారు.

**లెబనాన్‌తో ప్రత్యక్ష చర్చలు: నెతన్యాహు**
లెబనాన్ విజ్ఞప్తి మేరకు ఆ దేశంతో ప్రత్యక్ష చర్చలకు చర్యలు చేపట్టాలని మంత్రివర్గాన్ని ఆదేశించినట్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గురువారం తెలిపారు. వీలైనంత త్వరగా ప్రక్రియ ప్రారంభించాలని సూచించినట్టు చెప్పారు. హెజ్బొల్లా సంస్థ నిరాయుధీకరణ, ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య శాంతియుత సంబంధాలు నెలకొల్పడంపై చర్చలు ఉంటాయని వెల్లడించారు. అయితే చర్చల సమయంలో దాడుల నిలిపివేత ఉండదని స్పష్టం చేశారు. అంతకుముందు 'ఎక్స్'లో పోస్టు పెట్టిన నెతన్యాహు.. హెజ్బొల్లా స్థావరాలపై ఉధృతంగా దాడులు చేస్తామని, వైమానిక దాడులకు భౌగోళిక పరిమితులు అడ్డంకి కాదని పేర్కొన్నారు.

**కాల్పుల విరమణలోకి వెళ్లకుండా..?**
లెబనాన్‌తో ప్రత్యక్ష చర్యలకు సిద్ధమన్న నెతన్యాహు సంకేతాలు 'ఇరాన్'తో కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ భాగం కాకుండా చూసే ప్రయత్నమేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాల్పుల విరమణ ఒప్పందంలోకి వెళితే.. లెబనాన్‌పై తప్పనిసరిగా దాడులు నిలిపివేయాల్సి వస్తుందని, ఈ అంశంలో అమెరికాతోపాటు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ కూడా జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని నెతన్యాహు భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యక్ష చర్చలు చేపట్టడం, అవసరమైతే కొన్ని రోజులు దాడుల తీవ్ర తగ్గించడం చేయవచ్చని అంటున్నారు. చర్చల ప్రకటన చేసినా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగడాన్ని గుర్తు చేస్తున్నారు.

**దాడులు ఆపకుంటే..చర్చలు బహిష్కరిస్తాం: ఇరాన్**
లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఇరాన్ మండిపడింది. వెంటనే దాడులు నిలిపివేయాలని.. లేకుంటే ఇస్లామాబాద్‌లో జరగనున్న కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలను బహిష్కరిస్తామని హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ అంశం విడదీయలేని భాగమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బఘర్ గలీబఫ్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ తీరు తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తూనే ఉంటే అమెరికాతో చర్చలు అర్థరహితం అవుతాయని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్పష్టం చేశారు.

## బారామతిలో సునేత్రా పవార్ ఎన్నిక ఏకగ్రీవం!

**ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకొన్న కాంగ్రెస్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:**
మహారాష్ట్రలోని బారామతి అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నిక ఏకగ్రీవం కానుంది. దివంగత నేత, మాజీ ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ సతీమణి సునేత్రా పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు మార్గం సుగమం చేస్తూ కాంగ్రెస్ తన అభ్యర్థిని పోటీ నుంచి తప్పించింది. ఇటీవల జరిగిన విమాన ప్రమాదంలో అజిత్‌పవార్ ఆకస్మిక మరణం చెందిన సంగతి తెలిసిందే. ఆయనపై ఉన్న గౌరవంతోనే అభ్యర్థిని ఉపసంహరించుకున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ రమేష్ చెన్నితల స్పష్టం చేశారు. మొదట కాంగ్రెస్ తరపున అడ్వొకేట్ ఆకాశ్‌మోరేను బరిలోకి దించినప్పటికీ, పవార్ కుటుంబసభ్యురాలిపై పోటీ పెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్.. గురువారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి కొన్ని గంటల ముందు వెనక్కి తగ్గింది.

## గల్ఫ్‌కు కేంద్ర మంత్రులు

**ఖతార్‌కు పురీ, యూఏఈకి జై శంకర్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్9:**
యుద్ధం తాత్కాలికంగా ఆగినప్పటికీ భారత్‌లో ఇప్పట్లో చమురు ధరలు అదుపులోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలో పశ్చిమాసియాపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ, విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ గల్ఫ్ పర్యటనకు సిద్ధమయ్యారు. పురీ గురువారం ఖతార్‌కు బయలుదేరారు. రెండు రోజులు అక్కడే ఉంటారు. జై శంకర్ ఈనెల 11, 12 తేదీల్లో యూఏఈకు వెళ్లనున్నారు. ఎల్ఎన్‌జీ సరఫరాల పరిస్థితి గురించి పురీ ఖతార్ పాలకులతో చర్చలు జరుపుతారని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. మరోవైపు, ఇంధన భద్రత లక్ష్యంగా యూఏఈతో విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ చర్చలు జరపనున్నారు. గురువారం ఆయన మారిషస్‌కు బయలుదేరి వెళ్లారు. అక్కడినుంచి నేరుగా అరబ్ ఎమిరేట్స్‌కు జై శంకర్ చేరుకుంటారు.

## నేడే కేఎస్ పీపీ నాలుగో స్నాతకోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న**

**నీతి ఆయోగ్ పూర్వ సీఈఓ అమితాబ్ కాంత్**



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 9 :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం, హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) 2026 బ్యాచ్ విద్యార్థుల కోసం నాలుగో పట్టభద్రుల దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనున్న ఈ కార్యక్రమంలో 35 మంది పట్టభద్రులు ప్రజా విధానం, పరిపాలనా రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ మాజీ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అయిన అమితాబ్ కాంత్ విచ్చేస్తున్నారు. విశిష్ట సంస్కర్త, మేధో నాయకుడైన ఆయన, భారతదేశపు జీ-20 అధ్యక్షత సమయంలో కీలక పాత్ర పోషించి, చారిత్రాత్మకమైన న్యూఢిల్లీ నాయకుల ప్రకటనకు తోడ్పడ్డారు. ప్రజా సేవలో విశిష్టమైన వృత్తి జీవితం గడిపిన అమితాబ్ కాంత్, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, వ్యాపార సౌలభ్య సంస్కరణల వంటి పరివర్తనాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహించి, భారతదేశ ఆర్థిక, పాలనా స్వరూపాన్ని గణనీయంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులైన విద్యార్థుల బృందం యొక్క విజయాలను వేడుకగా జరుపుకోవడంతో పాటు, సమ్మిళిత వృద్ధికి, దేశ నిర్మాణానికి అంకితమైన భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో కేఎస్ పీపీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించనున్నారు.

### తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలకు

## ప్రీ-ప్రైమరీ పోస్టింగ్ కల్పించాలి

### దుగ్గొండి ఎంఈఓకు సర్పంచ్, పాలకవర్గం వినతి



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09,మీడియా టుడే.**
దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు ప్రీ-ప్రైమరీ స్కూల్ పోస్టింగ్ కల్పించాలని, అలాగే పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలతతో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామ నాయకులు దుగ్గొండి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)కు వినతిపత్రం సమర్పించారు.గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా తీసుకుని, గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చలు జరుపుతున్నామని వారు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చదివించడానికి పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక భారం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత, నాణ్యమైన విద్యా సదుపాయాలు గురించి వివరించామని పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమాల ఫలితంగా ఇప్పటికే సుమారు 35 మంది విద్యార్థులకు అడ్మిషన్లు చేపట్టినట్లు వారు తెలిపారు. అయితే, ఇంతమంది విద్యార్థులు చేరినప్పటికీ ప్రస్తుతం పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, దీంతో బోధన కార్యక్రమాలు ఇబ్బందికరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల పాఠశాలకు రెగ్యులర్‌గా ఐదుగురు ఉపాధ్యాయులను నియమించడంతో పాటు, ప్రీ-ప్రైమరీ స్కూల్ పోస్టింగ్ కింద మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించేందుకు జిల్లా విద్యాశాఖ ద్వారా అనుమతులు మంజూరు చేయాలని ఎంఈఓను కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తగిన ఉపాధ్యాయ సిబ్బంది ఉండటం అత్యంత అవసరమని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సంబంధిత అధికారులు ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మంపేట గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలత, వార్డు సభ్యుడు కునూరు సతీష్ కుమార్, వివిధ పార్టీల నాయకులు మోడెం మల్లేశం, భూమా అశోక్, రొట్టె రమేష్, బొనగాని ఆగయ్య, దొనపాటి భరత్, ముద్దుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాలనీలకు మంచి నీరు అందించండి

### జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 9 :**
పటాన్ చెరు నియోజకవర్గంలోని జలమండలి పరిధిలోగల నూతన కాలనీలకు సైతం రక్షిత మంచినీరు అందించేందుకు నిధులు కేటాయించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డి ని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామం, రాజరాజేశ్వరి కాలనీ ఫేజ్ 2, సృజన లక్ష్మీ కాలనీ ఫేజ్ 4, టైలర్స్ కాలనీ, లింగమయ్య కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీలలో మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి రోజు ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. పైన పేర్కొన్న కాలనీలలో నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని.. రెండు కోట్ల నిధులు మంజూరు చేస్తే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి.. అతి త్వరలో నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మెడికల్ బోర్డుపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరికాదు

### కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు

### సిఐటియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ తుమ్మల.రాజారెడ్డి



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 9 2026:**
కాసిపేట 1 గనిలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి.రాజేందర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంగా గుర్తింపు సంఘం నాయకుల అలసత్వం వల్లనే యాజమాన్యం కార్మికులకు నాణ్యమైన సమయానికి ఇవ్వాల్సిన నాణ్యత గల బిట్లు, సబ్బల్లు,బోల్టర్ మిషన్ బిట్లు, జాములు సరిగ్గా ఇవ్వడం లేదని లైన్మెన్ లకు గిరిమెట్లు, కీలలు వంటివి సప్లై చేయడం లేదని చివరకు రెస్ట్ రూమ్లు క్లీనింగ్, సేఫ్టీ లాకర్ల వంటివి గని సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. అనంతరం రాజేంద్రప్రసాద్, రాజ్ కుమార్ లకు ముఖ్య అతిథిగా వచ్చిన జనరల్ సెక్రటరీ తుమ్మల.రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వాలు వేరైనా కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు ఒకటేనని, అందుకే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనని చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నారని, మెడికల్ బోర్డుపై కార్మిక సంఘాలను బదనాం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకి రావాల్సిన బకాయిలపై మాత్రం నోరు మెదపడం లేదని పైపెచ్చు సింగరేణి సంస్థను ఏటీఎం కార్డు లాగా వాడుకుంటున్నారని, బకాయిలు ఇప్పించడం కొరకు సిఐటియుగా హైదరాబాద్ లో త్వరలో పెద్ద ఎత్తున పోరాటం చేయబోతున్నామని అన్నారు. గుర్తింపు సంఘం నాయకులు గత సంవత్సరం లాభాల ప్రకటన సమయంలో మిన్నకుండి ఇప్పుడు గగ్గోలు పెడుతూ లేబర్ కమిషనర్ నిర్వహించిన రెండు సంవత్సరాల కాలపరిమితి ముగియగానే పరిష్కరించలేని సమస్యలపై ఇప్పుడు పోరాటం ఒంటరిగా చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేయడానికి పెద్దన్న పాత్ర పోషించేలా ముందుకు వచ్చి పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. మరోవైపు ఐ ఎన్ టి సి నాయకులు శాలువాలు కప్పుతో బొకేలు ఇచ్చిన ఇప్పటికి మెడికల్ బోర్డును కట్టించలేకపోయారని ఇప్పుడు యూనియన్ నే బధనం చేస్తుంటే ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఇప్పటికే వేజ్ బోర్డు కమిటీ వేయాల్సి ఉండగా లేబర్ కోడ్ లను అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో కోలిండియా యాజమాన్యం స్పందించడం లేదని అందుకే ఈ లేబర్ కోడులను వెనక్కు తీసుకునేలా ఎనర్జీ సెక్టార్ లోని అన్ని యూనియన్లతో జాతీయస్థాయిలో సిఐటియుగా చర్చలు జరుపుతున్నామని త్వరలో కార్మికులందరూ నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం గనిలోని స్థానిక సమస్యలపై మేనేజర్ సతీష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ నాగవెల్లి శ్రీధర్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్, దెబ్బటి.శ్రీనివాస్, కాసిపేట గనుల ఇన్చార్జి గోపాలకృష్ణ, బుద్దె.సురేష్, ధనిశెట్టి.సురేష్, జుట్టు.అజయ్,గజ్జల సత్యనారాయణ కొండు.తిరుపతి, రాజశేఖర్, ఆర్గనైజర్ చైతన్యరెడ్డి మరియు కార్మికులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో ZPHS పాఠశాల కూల్చివేతపై బీజేపీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 9 :**
పటాన్ చెరు పట్టణంలోని బస్వేశ్వర స్ట్యాచ్యూ పక్కన ఉన్నగ్రాను పాఠశాల కూల్చివేతపై భారతీయ జనతా పార్టీ పటాన్ చెరు శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెరు ఎంఆర్ఓ, ఎంఈఓ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1960లో స్థాపించబడిన ఈ పాఠశాలలో ఎంతో మంది మహనీయులు, గొప్ప వ్యక్తులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగారు. అలాంటి గొప్ప పాఠశాలను పటాన్ చెరు ప్రజలు పవిత్రంగా భావిస్తారు. అయితే రోడ్ ఎక్స్టెన్షన్ పేరుతో సరైన విధానం (ప్రొసీజర్) పాటించకుండా ఈ పాఠశాలను పూర్తిగా నేలమట్టం చేయడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. ముందుగా పాఠశాల ముందు ఉన్న షాపులను ఖాళీ చేయకుండా, అక్రమ నిర్మాణాలను తొలగించకుండా నేరుగా పాఠశాలను కూల్చివేయడం అనుమానాస్పదంగా ఉంది. నిబంధనల ప్రకారం ముందుగా చుట్టుపక్కల ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి, తరువాతే ఇలాంటి చర్యలు చేపట్టాలి. ఈ విధంగా వ్యవహరించడం పాఠశాల స్థలాన్ని కబ్జా చేయాలనే ఉద్దేశంతో జరిగినట్టుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పాఠశాలతో అనుబంధం ఉన్న ఎంతో మందికి బాధ కలుగజేస్తుంది. ఈ చర్యను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ,




పాఠశాల ఆస్తిని కాపాడాలని, ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేదా కబ్జాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తుంది. పటాన్ చెరు లో ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ఆక్రమణలు జరిగినా భారతీయ జనతా పార్టీ ఉపేక్షించదని, భారీ నిరసనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసినవారిలో పటాన్ చెరు పట్టణ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా నాయకులు నరేష్ ,ముదిరాజ్ జగన్ ,శ్రీధర్, ప్రసాద్, రామచంద్ర, రజనీ లు ఉన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీలో అక్రమాలపై బాధితుల ఆవేదన

**15 అడుగుల ప్రధాన దారిని ఆక్రమించి అక్రమ నిర్మాణం**

**చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09,మీడియా టుడే.**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట బైపాస్ రోడ్డులోని సర్వే నెంబరు 280 వద్ద ఉన్న 15 అడుగుల వెడల్పు గల ప్రధాన దారిని ఆక్రమించి, స్థానికురాలు చింత వీరలక్ష్మి అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు.బాధితుల వివరాల ప్రకారం, ఈ దారి నంద్యాల వీరారెడ్డి, ఇస్రం బాబు, పరికరాల సుభద్ర, వంగ రవితో పాటు మరో 20 కుటుంబాలకు ప్రధాన రాకపోకల మార్గంగా ఉపయోగపడుతోంది. అయితే, సుమారు నాలుగు నెలల క్రితం చింత వీరలక్ష్మి ఈ దారిని ఆక్రమించి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు బాధితులు చెబుతున్నారు.ఈ ఫెన్సింగ్ తొలగించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే, "నేను ఎస్సీ మహిళను, మీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతాను" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.

**ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం...**

ఈ సమస్యపై బాధితులు పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం లభించలేదని తెలిపారు. అంతేకాకుండా, ఒక రాజకీయ నాయకుడు కమిషనర్‌పై ఒత్తిడి తెస్తున్నాడనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. దీంతో సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించలేదని ఆరోపిస్తున్నారు.
ఇదే విషయమై నర్సంపేట పోలీసులకు కూడా పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని బాధితులు ఆరోపించారు. పోలీసు సిబ్బంది రెండుసార్లు ఘటనాస్థలికి వచ్చి అక్రమ ఫెన్సింగ్ తొలగించాలని సూచించినప్పటికీ, ఆదేశాలు అమలు కాలేదని తెలిపారు.

**దాడుల బెదిరింపులు.. ఉద్రిక్త పరిస్థితులు...**

బాధితుడు వంగ రవి తెలిపిన వివరాల ప్రకారం, ఒక స్థానిక రౌడీ రాజకీయ నాయకుడు కొంతమంది వ్యక్తులను ప్రోత్సహిస్తూ, "ఈ భూమి వద్దకు వంగ రవి వస్తే దాడి చేయాలి" అని రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. కొంతమంది ఆటోలు నడిపే వ్యక్తులు, చిల్లర రౌడీలను కూడగట్టి అక్కడ ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు.దీంతో బాధిత కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయని, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని 20 కుటుంబాలకు వెళ్లే ఈ దారిని యథాస్థితికి తీసుకురావాలని కోరుతున్నారు.

**25 రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు...**

ఈ సమస్య పరిష్కారం కోసం బాధితులు దరఖాస్తు చేసిన రోజు నుంచి ఇప్పటివరకు సుమారు 25 రోజులుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు.అలాగే, మున్సిపల్ కమిషనర్, టీపీవో, టీపీఎస్ అధికారులను కలవడం, ఫోన్లు చేయడం, విన్నవించడం వంటి ప్రయత్నాలు దాదాపు 200 సార్లకు పైగా చేసినప్పటికీ, ఎలాంటి పరిష్కారం కనిపించలేదని వాపోయారు.

**అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు**

స్థానిక స్థాయిలో న్యాయం జరగకపోవడంతో, బాధితులు ఈరోజు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి, తక్షణ పరిష్కారం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు.అదనపు కలెక్టర్ జోక్యంతో అయినా సమస్యకు పరిష్కారం లభిస్తుందని బాధిత కుటుంబాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# పోషణ పక్షం సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

## పిల్లల పోషణ, పరిశుభ్రతపై తల్లులకు అవగాహన



**వరంగల్ జిల్లా బ్యూరో , ఏప్రిల్ 09,మీడియా టుడే.**
పోషణ పక్షం కార్యక్రమాల్లో భాగంగా ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యకరమైన పెరుగుదల, సరైన పోషకాహారం, పరిశుభ్రత, తల్లుల బాధ్యతలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా పిల్లలకు వయస్సుకు తగిన బరువు, ఎత్తు ప్రతీ నెల అంగన్‌వాడీ కేంద్రంలో తప్పనిసరిగా పరీక్షించుకోవాలని తల్లులకు సూచించారు. పిల్లల ఎదుగుదలపై నిరంతర పర్యవేక్షణ ఉండటం వల్ల పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని వివరించారు.అలాగే ప్రతి ఇంటిలో పెరటి తోటలు పెంచుకోవడం ద్వారా తాజా కూరగాయలు, ఆకుకూరలు అందుబాటులోకి వస్తాయని, వాటి ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మెరుగైన పోషకాహారం పొందగలరని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని తల్లులు, పిల్లలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో తల్లుల పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రతి నెల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాడి అచ్యుతం, ఉపసర్పంచ్ కదురు సారయ్య, సీడీపీఓ మధురిమ, సూపర్వైజర్ రమ, అంగన్‌వాడీ టీచర్లు అనసూర్య, విజయకుమారి, విజయ, హెల్పర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

**నడిగూడెం, ఏప్రిల్ 9 (మీడియా టుడే)**
;రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన పడొద్దని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడాతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఏరకం 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ రకం 2369 రూపాయలు మరియు బోనస్ 500 రూపాయలు గా నిర్ధారించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించే రైతులు తప్పక పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్ తప్పక తీసుకురావాలని సూచించారు. ధాన్యంలో తేమ,తాలు,మట్టి పెల్లెలు లేకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్టూరి పుష్ప నాగేందర్ రెడ్డి, తహశీల్దార్ సోమపొంగు సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఆర్ ఐ గోపాలకృష్ణ,



ఏపిఎం దుర్గాప్రసాద్, సీసీ సీనయ్య, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, ఏ ఈ ఓ రేణుక, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ రాణి, మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసాని శివలింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

**కొనుగోలు కేంద్రాలు పెంచకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**పాకాల ఆయకట్టు కింద వరిపొలాలు ఎండిపోతున్నా పట్టించుకోరా?**

**ఖానాపూర్, ఏప్రిల్ 09:**
నర్సంపేట నియోజకవర్గ పరిధిలో మక్కలు సాగు చేసిన రైతులు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అదనపు మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఖానాపూర్ మండలంలో రైతుల సమస్యలపై మాట్లాడిన ఆయన, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ, నర్సంపేట నియోజకవర్గ పరిధిలో ఈ యాసంగి సీజన్‌లో 70 వేల ఎకరాలకు పైగా రైతులు మక్కజొన్న పంట సాగు చేశారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద సాగు విస్తీర్ణానికి సంబంధించిన పూర్తి లెక్కలు ఉన్నప్పటికీ, పంట దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

**కొనుగోలు కేంద్రాలు తక్కువ... రైతులకు ఇబ్బందులు ఎక్కువ**
ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా ఒకటి, రెండు కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా మండల కేంద్రాలు, మార్కెట్లలో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం వల్ల గ్రామీణ ప్రాంత రైతులకు మక్కలు అమ్ముకోవడం తీవ్ర అసౌకర్యంగా మారిందని పేర్కొన్నారు.రైతులు పండించిన మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మే అవకాశం లేక, ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను రైతులు రూ. 1700 నుంచి రూ. 1800కే విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**బోనస్ హామీ ఎక్కడ? చెల్లింపులు ఎక్కడ?...**
మక్కలకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పినా, ఇప్పుడు ఆ హామీ గురించి ఎలాంటి చర్చ కూడా లేదని అన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన మక్కలకు కూడా రైతులకు డబ్బులు చెల్లించలేదని ఆరోపించార"మక్కల కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి, రైతులను రోడ్డుపైకి నెట్టేసింది ఈ ప్రభుత్వం" అని ఆయన మండిపడ్డారు.

**పాకాల నీళ్లు ఉన్నా... రైతులకు సాగునీరు ఎందుకు లేదు?**
పాకాల సరస్సులో గోదావరి నీళ్లు సరిపడా ఉన్నప్పటికీ, పాకాల ఆయకట్టు కింద ఉన్న రైతుల వరిపొలాలకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు.
నీరు అందక వరిపొలాలు ఎండిపోతున్నా, రైతుల ఆవేదనను పట్టించుకునే



పరిస్థితి కనిపించడం లేదని అన్నారు.

**కేసీఆర్ హయాంలో రైతులకు అండ... ఇప్పుడు కష్టాల పాలిట రైతు...**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో రైతులకు సాగునీరు, రైతుబంధు, కొనుగోలు కేంద్రాలు సమయానికి అందుబాటులో ఉండేవని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు అనిశ్చితిలోకి నెట్టబడ్డారని పేర్కొన్నారు.
"రైతుల పంటకు సరైన ధర, సమయానికి కొనుగోలు, సాగునీటి భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఇప్పుడు రైతుల పాలిట శాపంగా మారింది" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**వర్షాల హెచ్చరికల మధ్య వెంటనే చర్యలు తీసుకోవాలి**
వాతావరణ శాఖ రానున్న రోజుల్లో వర్షాల అవకాశం ఉందని హెచ్చరిస్తోందని, ఇలాంటి సమయంలో రైతులు మక్కలను బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉంచాల్సి వస్తోందని తెలిపారు.అందువల్ల తక్షణమే అన్ని గ్రామాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలను పెంచి, రైతుల వద్దనున్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**లేకపోతే రైతులతో కలిసి ఆందోళనలు**
ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించకపోతే, రైతులకు మద్దతుగా నిరసనలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

**ఈ పరిస్థితికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.**
కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, సర్పంచులు, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో సూరయ్య జీవితం

# నేటి యువతకు ఆదర్శం

**నడిగూడెం ,ఏప్రిల్ 9 ( మీడియా టుడే)-:**
నాడు నడిగూడెం మండలంలో అటెండర్ గా కెరియర్ ప్రారంభించి పట్టుదలతో అకుంఠిత దీక్షతో సేవా నిరతితో అంచలంచెలుగా పైకి ఎదుగుతూ అదే మండలంలో నేడు ఎమ్మార్వో గా విధులు నిర్వర్తిస్తుండడం ఆదర్శనీయమని నేటి యువత సూరయ్య జీవితం నుంచి ప్రేరణ పొంది జీవితంలో పైకి ఎదగాలని పట్టుదలతో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందని ఆర్



కృష్ణయ్య బీసీ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కోఆర్డినేటర్ కాసాని శివ తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ ని సత్కరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరు సుదీర్ తిరుపతమ్మ , నారాయణపురం గ్రామ సర్పంచ్ అట్టూరి పుష్పావతి నాగేందర్ రెడ్డి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఐకెపి సెంటర్ ను కూడా ప్రారంభించడం జరిగింది

# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

**బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు.**

**కోదాడ ఏప్రిల్ 9 మీడియా టుడే-:**



ప్రముఖ భారతీయ సామాజిక సంస్కర్త, రచయిత ,కుల వ్యతిరేక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఏప్రిల్ 11న గ్రామ గ్రామాన,వాడవాడల, ఇంటింట ఘనంగా జరిపి విజయవంతం చేయాలని బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు పిలుపునిచ్చారు. కోదాడలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు .1827లో జన్మించిన పూలే సామాజిక అసమానతలను తొలగించన క్రాంతి రేఖ, దీనజనుల జీవితాల్లో వెలుగు రేఖగా వెలుగుందారని అన్నారు.స్త్రీ విద్య,దళిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. సమాజంలోని ప్రతి ఒక్కరు పూలే జీవిత చరిత్రను పట్టణం చేయాలని,ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కుల మత భేదాలకు అతీతంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు,రాజకీయ ప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని రాములు కోరారు.

# ఉచిత మెగా వైద్య శిభిరం




**నడిగూడెం, ఏప్రిల్ 9 (మీడియా టుడే):-**
సూర్యపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో కత్రం ఆరోగ్య ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాశీప్ నిర్వహించారు. ఈ శిభిరంలో అరవై మందికి ఆరోగ్య సమస్యలు ఉన్న గ్రామ ప్రజలకు ఉచిత మందులు పంపిణి చేశారు. మరియు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ శిభిరం తెల్లబల్లి గ్రామశీలో నిర్వహించడం పదవసారి అని వైద్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి, సర్పంచ్ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎదురుగట్ల చెరువు లోకి గోదావరి జలాలు

# రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**
: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ చెరువులోకి గోదావరి జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడు తుండగా, గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ ఆని , కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. సోయినేనీ కరుణాకర్. గ్రామ సర్పంచ్ కడారి తిరుపతి సంధ్య అడిక శ్రీనివాసరెడ్డి, జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం , నేదూరీ నరసయ్య, పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ , వంగపల్లి మల్లేశం ,గంగారెడ్డి భూమిరెడ్డి , సత్యనారాయణ రెడ్డి , ప్రకాష్ రామస్వామి, బాలయ్య, కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు

# కోహెడ మండలం నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన : సామల నవీన్ కుమార్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 09**




సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సామల నవీన్ కుమార్. జిల్లా కలెక్టర్ మంగళవారం తహసిల్దారులను డిప్టేషన్పై బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి ప్రక్రియలో భాగంగా కోహెడ మండలం తహసీల్దారుగా సామల నవీన్ కుమార్, నయాబ్ తహసిల్దార్ కోహెడ, తహసిల్దార్ పిఎసిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. మరియు మండల గిర్ధవార్‌గా ఆర్. సంజీవ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు బి. రాములు, గిర్ధవార్ బి. ఎల్లయ్య, మండల సర్వేయర్ జైపాల్ గౌడ్, గ్రామ పాలన అధికారులు, మీ సేవ, భూభారతి ఆపరేటర్లు , ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతన తహసిల్దార్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేశారు.

# జైళ్లలో ఆరోగ్య భద్రతకు మెగా క్యాంప్

## వరంగల్ సెంట్రల్ జైల్, నర్సంపేట సబ్ జైల్‌లో ఖైదీలు -సిబ్బందికి వైద్య పరీక్షలు



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09,మీడియా టుడే.**

జైళ్లలో ఉన్న ఖైదీలు, సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వరంగల్ సెంట్రల్ జైల్ మరియు నర్సంపేట సబ్ జైల్లో హెల్త్ మెగా క్యాంప్ నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి సూచనల మేరకు నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్య శిబిరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ బి. సాంబశివరావు, జైళ్లలో నివసించే ఖైదీలు, విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ శిబిరంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు అందించినట్లు వెల్లడించారు.జైళ్ల వంటి మూసివాతావరణం ఉన్న ప్రదేశాల్లో సంక్రమిత వ్యాధులతో పాటు జీవనశైలి సంబంధిత అనారోగ్యాలు కూడా వేగంగా వ్యాపించే అవకాశం ఉందని, అందువల్ల పరిశుభ్రత, సరైన ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలి ప్రతి ఒక్కరికీ అవసరమని సూచించారు.అలాగే మానసిక ఒత్తిడి, శారీరక కదలికల లోపం, అసమతుల్య జీవనశైలి కూడా ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని పేర్కొన్నారు. రోజువారీ జీవితంలో యోగా, ధ్యానం, వ్యాయామం వంటి అలవాట్లు పెంపొందించుకుంటే శారీరక--మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.ఏదైనా అనారోగ్య లక్షణం కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సిబ్బందిని సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన సమస్యలను ముందుగానే నివారించవచ్చని ఆయన సూచించారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య అవగాహనతో జీవనశైలిని మెరుగుపరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో జైలు సూపరింటెండెంట్లు, నిపుణ వైద్యులు, ఖైదీలు, జైలు సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముద్దసాని ఆశయాలను కొనసాగిస్తాం

**రైతులు, పేద ప్రజల కోసం నిరంతరం పరితపించిన నాయకుడు**

**వచ్చే 15వ వర్ధంతి నాటికి జమ్మికుంటలో విగ్రహం**

**దామోదర్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**






**కరీంనగర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**

: రైతుల కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని, ఆయన ఆశయాలను సదా కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న 15వ వర్ధంతి కార్యక్రమం రోజున జమ్మికుంటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి పదివేల మందితో సభ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. మాజీ మంత్రి, దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ పురస్కరించుకొని మానకొండూరు మండలం సదాశివ పల్లి జంక్షన్ లో నెలకొల్పిన ఆయన వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆయన కాంస్య విగ్రహాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఆవిష్కరించారు. సర్దార్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అలుగునూరులోని శ్రీ లక్ష్మీ నరసింహ కన్వెన్షన్ లో నిర్వహించిన ముద్దసాని దామోదర్ రెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఎప్పుడో ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అనివార్య కారణాలవల్ల కార్యరూపం దాల్చలేదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నాయకత్వం వహించిన దామోదర్ రెడ్డి ఎంతోమంది నాయకులను తీర్చిదిద్దారని అన్నారు. తనతో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి లను ఎమ్మెల్యేలను చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. దామోదర్ రెడ్డి వల్లనే తాను ఈ స్థాయికి వచ్చానని విజయ రమణారావు సగర్వంగా చెప్పారు. ప్రజలతో, పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎలా ఉండాలో, వారికి దగ్గరగా ఉండి ఎలా పనులు చేయాలో దామోదర్ రెడ్డిని చూసి నేర్చుకున్నానని తెలిపారు. మా సోదరుడు చనిపోతే తమకు దగ్గరుండి పని చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపక్ష హోదాలో ఉన్నటువంటి ఏకైక ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి అని, 1994లో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. నిరంతరం ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, రైతుల కోసం కృషి చేశారని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గంలో ఒక్క మడి కూడా ఎండకుండా కాలువ ద్వారా నిరంతరం నీళ్లు పారించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆనాడు గ్రామాల్లో నక్సలైట్ల ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో చాలామంది యువకులు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఎన్కౌంటర్ల పాలు కాకుండా, పోలీసు దెబ్బలు తినకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. తనను నమ్ముకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు న్యాయం చేశారని అన్నారు. ఆయన ఒక్క పిలుపు ఇస్తే పదివేల మంది కార్యకర్తలు ఒక చోటికి చేరేవారన్నారు. కమలాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా తయారు చేశారని,ఇప్పటికీ ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని అన్నారు. రెండు దశాబ్దాల పాటు వరుస విజయాలతో దూసుకుపోయిన దామోదర్ రెడ్డి,2004 ఎన్నికల్లో అనారోగ్య కారణాల వల్లనే ఆయన ఓటమి చెందారని తెలిపారు. దామోదర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన గురించి తలవని ఊరు, మనిషి లేదని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని విజయ రమణారావు పిలునిచ్చారు

**పేద ప్రజల పక్షపాతి దామోదర్ రెడ్డి**

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

రెండు దశాబ్దాల పాటు సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన ముద్దసాని దామోదర్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. ముద్దసానిది మా పక్క ఊరే కావడంతో ఆయన వద్దకు ఏ పనికి వెళ్లినా కూడా కాదనకుండా చేశారని గుర్తు చేశారు. ఆయన ఫోను తీశాడు అంటే ఆ పని కచ్చితంగా కావాల్సిందేనని అన్నారు. ఆయనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎంతో సేవ చేశాడని గుర్తు చేశారు. దేవాలయాల్లోకి దళితులను రానివ్వ లేని రోజుల్లో ఇల్లందకుంట దేవస్థానానికి దళితుడిని చైర్మన్ చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. తన కుటుంబ సభ్యులు వ్యతిరేకించినా కూడా ఒక దళితురాలిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారని అన్నారు. దామోదర్ రెడ్డి విగ్రహాన్ని దామోదర్ రెడ్డి నాయకత్వం ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిందని, ఆయన నాయకత్వంలో పలువురు ఎమ్మెల్యేలుగా, ప్రజా ప్రతినిధులు గా ఎన్నికయ్యారని అన్నారు. దామన్న అడుగుజాడల్లో నడుస్తున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామని సత్యనారాయణ స్పష్టం చేశారుకరీంనగర్ జిల్లాను శాసించిన ఏకైక నాయకుడు దామోదర్ రెడ్డి అని,ఆ నాయకుని వర్ధంతిని మనం జరుపుకోవడం సంతోషకరమన్నారు.ముద్దసానికి కృతజ్ఞతగా సదాశివపల్లిలో విగ్రహాన్ని నెలకొల్పామని కవ్వం పల్లి వివరించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కూడలిని మంచి ఐలాండ్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాటి టీడీపీ నాయకులు దామోదర్ రెడ్డితో గడిపిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కొందరు ఉద్వగానికి లోనయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ ముద్దసాని దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు, ఆయన అనుసరించిన విధానాలు రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువకులు రాజకీయాల్లోకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కె శ్రీనివాస్,పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతుపల్లి ఎల్లయ్య, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్దసాని పురుషోత్తం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కొత్తూరి జగన్ గౌడ్, వాసాల రమేష్, డాక్టర్ పి. రవీందర్ రావు, కర్రు నాగయ్య, మాదాడి శ్రీనివాస్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, తగ్గు దామోదర్,ఆకుల నరసయ్య, మినుపాల ప్రకాష్ రావు, అక్కపాక తిరుపతి, కొత్త తిరుపతిరెడ్డి, కందుల ఆది రెడ్డి, చందా గాంధీ,బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఊకంటి మధుకర్, పడాల అజయ్, పొనగంటి మల్లయ్య, కట్టంగూరి శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి, రఘు, కార్పొరేటర్ నందిని, బండారి రమేష్, గోపు మల్లారెడ్డి, రవి యాదవ్, కంది అశోక రెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, నోముల అనిల్, రవీంద్ర చారి, తాళ్లపల్లి సంపత్ గౌడ్ జావా శ్రీనివాసరెడ్డి, ముసుకు ఉపేందర్ రెడ్డి, గోపగోని బసవాగౌడ్, ముఖ్యసా రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో రైతుల సరుకులన్నింటికీ జెండా పాట అమలు చేయాలి

**మిర్చి క్వింటాకు రూ.25 వేల మద్దతు ధర ప్రకటించాలి**

**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్.**

**ఎనుమాముల మార్కెట్‌ను సందర్శించిన ఏఐకేఎఫ్ ప్రతినిధి బృందం**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09,మీడియా టుడే.**

మార్కెట్లో రైతులు విక్రయానికి తీసుకొచ్చే అన్ని రకాల వ్యవసాయ సరుకులకు జెండా పాట విధానాన్ని సమానంగా అమలు చేసి రైతుల దోపిడీని అరికట్టాలని, అలాగే మిర్చి పంటకు క్వింటాకు రూ.25 వేల కనీస మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.గురువారం ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న పంటల కొనుగోలు ప్రక్రియను పరిశీలించింది. ఈ సందర్భంగా మార్కెట్‌కు వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంది. అనంతరం అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, డీఎంఓ సురేఖ, మార్కెట్ కార్యదర్శి మల్లేశంలకు రైతుల సమస్యలపై మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ,రైతులు ఆరుగాలం శ్రమించి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని పంటలు పండించినా, మార్కెట్లో సరైన ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మిర్చి కొనుగోళ్లలో జెండా పాట పేరుతో కొద్దిమంది రైతుల సరుకులకే అనుకూల ధర అమలు చేసి, మిగతా రైతుల సరుకులను భారీ వ్యత్యాసంతో తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు.మిర్చి కొనుగోళ్లలో స్పష్టమైన ప్రమాణాలు లేకపోవడం వల్ల వ్యాపారులు, కొనుగోలుదారులు తమ ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తున్నారని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి మంచి డిమాండ్ ఉన్నప్పటికీ, గతంతో పోలిస్తే పంట విస్తీర్ణం, దిగుబడి తగ్గిన ఈ సమయంలో రైతులు పండించిన మిర్చికి తగిన ధర ఇవ్వకుండా కుంటి సాకులు చెప్పడం అన్యాయమని అన్నారు.అందువల్ల కనీసం జెండా పాటను అన్ని రైతుల సరుకులకు స్వల్ప వ్యత్యాసంతో సమానంగా అమలు చేయాలని, అలాగే మిర్చి పంటకు క్వింటాకు రూ.25 వేల కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలను తక్కువ ధరలకు కొనుగోలు చేసి నష్టపరిచే, మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ముక్కెర రామస్వామి, జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, రైతు సంఘం నాయకులు మంద రవి, కర్ర రాజిరెడ్డి, ఐతం నాగేష్, మొగిలి శ్రీనివాసరావు, పరిమళ గోవర్ధన్ రాజు, సోమిడి రవి, పేరబోయిన ఐలోని నరసయ్య, ప్రభాకర్ తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మత్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

## రేపాక గ్రామ మత్య కార్మికులు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**

రేపాక గ్రామంలో మత్య కార్మికులము 62 మంది కుటుంబాలు ఉండగా మాకు మత్య పారిశ్రామిక సంఘం ద్వారా మాకు ఎలాంటి ఉపాధి రావడం లేదని ప్రభుత్వం మాకు అన్ని విధాలుగా చెరువు లో వేసేందుకు చేప పిల్లలు ఇచ్చిన కుడా అవి మాకు సరిపోగా మాకు ఇబ్బందిగా ఉందని అన్నారు, దాంట్లో భాగంగా మా గ్రామం లో 62 కుటుంబాలకు గురువారం రోజు రేపాక గ్రామంలోని ( ఎన్నాకుంట ) చెరువులో చేపలు పట్టడం జరిగింది , మా కులములోని 25 మంది మత్య కార్మికులు చేపలు పట్టిన కూడా మాకు 200 రూపాయలు రావడం జరుగింది కనీసం రోజువారి కూలి కూడా రావడం లేదని మా మాత్య కార్మికులకు ప్రభుత్వం ద్వారా మమ్మల్ని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో రేపాక గ్రామ మత్య శాఖ సంఘం అధ్యక్షులు పిట్టల నర్సయ్య , ఉపాధ్యక్షులు. కథ వేణుగోపాల్ , సెక్రటరీ పందుగ మల్లేశం , తో పాటు కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి- ఎమ్మెల్యే



**కోదాడ, ఏప్రిల్ 09 (మీడియా టుడే)-:**
కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో గురువారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోదాడ నియోజకవర్గ పరిధిలోని 444 మంది లబ్దిదారులకు రూ 1.38 కోట్ల విలువ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ప్రతి పేదవానికి ఒక వరం లా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని కుసుమ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి సమాజానికి చూపిస్తున్నారు



కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం పరివార్ హోటల్ రాధిక వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా పనిచేస్తూ ప్రజలకు నిజాయితీతో కూడిన సమాచారాన్ని అందించడం ఎంతో బాధ్యతతో కూడిన పని అని అన్నారు. జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి సమాజానికి చూపిస్తున్నారని, వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్య భద్రత, బీమా సౌకర్యాలు, గృహ స్థలాల కేటాయింపు వంటి అంశాల్లో జర్నలిస్టులకు మరింత సహాయం అందించేందుకు కృషి జరుగుతోందని చెప్పారు. కాప్రా ప్రెస్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు జర్నలిస్టుల ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో జర్నలిస్టులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కృషి అభినందనీయం అని అలాగే స్థానిక సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే గారు ఎల్లప్పుడూ సహకరిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు దీ=ూ పార్టీ నాయకులు పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సివిల్ ఇంజనీర్ గజవెల్లి పరమాత్మకు దళిత రత్న అవార్డు



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 09)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన యువ సివిల్ ఇంజనీర్ గజవెల్లి పరమాత్మకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కమైన "దళిత రత్న-2026" అవార్డును ప్రదానం చేసింది. గూడూరు మండలం ఎ సి కాలనీకి చెందిన పరమాత్మ నిరుపేద కుటుంబంలో జన్మించి కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకుని ఆదర్శప్రాయంగా నిలిచాడు .చిన్ననాటి నుంచే సేవా దృక్పథంతో పెరిగిన పరమాత్మ అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ తన వంతు సహకారం అందించాడు. పేదరికం లక్ష్య సాధనకు అడ్డుకాదని నిరూపిస్తూ, బాసరలో ఐఐటీ నుండి బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ట్రాన్స్కో విభాగంలో సివిల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఈ )గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. సామాజిక సేవతో పాటు దళితుల అభ్యున్నతికి కృషి చేస్తూ, కళారంగంలోనూ తన ప్రతిభను చాటుకున్న పరమాత్మ ఆర్టికల్స్ రచన, పాటలు, కవిత్వం వంటి విభిన్న రంగాలలో నైపుణ్యం ప్రదర్శించాడు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ మంచి పేరు సంపాదించాడు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో ప్రదానం చేసే పురస్కారాల సందర్భంగా పరమాత్మకు "దళిత రత్న" అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న గజవెల్లి పరమాత్మ మాట్లాడుతూ, తనకు ఈ గౌరవం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎదుగుదలకు తోడ్పడిన కుల సంఘ నాయకులు, మిత్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు అభినందనల

## వెల్లువవరుస సన్మానాలతో ఘన సత్కారం



**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
ఖమ్మం జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు, రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి అన్ని వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సేవలకు గుర్తింపుగా వివిధ సంఘాలు, ప్రముఖులు వరుసగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా సత్కరిస్తున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్, ఎస్సీ స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్లు రుక్మారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్.ఎస్. జైపాల్ మాట్లాడుతూ, "విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ, హాస్టల్ ఫోరం ఉద్యోగ సంఘాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న రుక్మారావు అందరికీ ఆదర్శం. దళిత రత్న అవార్డు ఆయన నిరంతర సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు" అని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు) రుక్మారావును మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకుంటూ, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రెజరర్ తిరుపతిరావు మాట్లాడుతూ, సమాజ సేవ పట్ల అంకితభావం, విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి, మరియు ఉద్యోగ సంఘ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రుక్మారావు సేవలు ఎంతో ప్రశంసనీయం. ఈ అవార్డు వారి కృషికి వచ్చిన న్యాయమైన గుర్తింపు మాత్రమే కాకుండా, మాకు అందరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇక గురువారం మాజీ సైనిక ఉద్యోగులు కూడా రుక్మారావును ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులోని ఇంటర్నేషనల్ స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఎం.అరుణ్, ఇండియన్ వెటర్న్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు శాలువా, జ్ఞాపి కలతో సత్కరించారు. ఈ సందర్భ ంగా ఎస్.ఎం.అరుణ్ మాట్లాడుతూ, "గత 15 సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రుక్మారావు ఉద్యోగులందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎన్నికైన జెడ్.ఎస్. జైపాల్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, సిహెచ్.నాగమణి, బాలాజీ, వసంత, మాధురి, పులాన్ దేవి, హనుమంతరావు, బాలు, నరసింహారావు తదితరులతో పాటు డిగ్రీ లెక్చరర్ వడిగా రాజ్ కుమార్, జానపద కళాకారుడు మోదుగు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ నగరకార్యదర్శులు గానూతనంగాఎన్నికైన మున్నూరు

## కాపు సోదరుల కు శుభాకాంక్షలు- మున్నూరు కాపు సంఘం పటేల్స్ మరియు కాంగ్రెస్ జిల్లా కమిటీ.



**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
నూతనంగా ఎన్నికైన మన సోదరులు, సముద్రాల శ్రీనివాస్ రావు, గంగిశెట్టి శ్రీనివాస్ రావు, సంపటం నరసింహరావు, కోనేటి నారాయణ, అర్వపల్లి శివ మరియు నాగిశెట్టి రాధాకృష్ణలకు మున్నూరు కాపు సంఘం పటేల్స్ మరియు కాంగ్రెస్ జిల్లా కమిటీ తరుపున అభినందనలు మరియు శుభాకాంక్షలు. ఈ శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో రాష్ట్ర మున్నూరు కాపు నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్, మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జడ్పీటిసి పసుపులేటి దేవేందర్, రాష్ట్ర మహిళా నాయకురాలు డిసిసి ఉపాధ్యక్షులు పగడాల మంజుల, సీనియర్ నాయకులు ఉండిలా గంగాధర్,సువర్ణపురం సర్పంచ్ పసుపులేటి నాసరయ్య, పిసిసి రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు,మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు, తల్లాడ మండలం సీనియర్ నాయకులు గోవింద్ శ్రీనివాస్, మధిర నియోజకవర్గం నాయకులు సూరంశెట్టి భాస్కరరావు, కిశోర్,ఖమ్మం నగర కార్పొరేటర్స్ రాపర్తి శరత్, చామకూరి వెంకట నారాయణ, మదూరి ప్రసాద్, మున్నూరు కాపు నగర అధ్యక్షులు మదూరీ పూర్ణ చందర్ రావు, బొమ్మిశెట్టి రమేష్,చెరుకూరీ పూర్ణ, చౌడం నరసింహారావు,కెకెసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ కుమార్, కాసిన్ని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామిశెట్టి మనోహర్ నాయుడు, మాజీ ఎంపీపీ పసుపులేటి లక్ష్మీ, ఇమ్మడిశెట్టి సంపత్, నాళం సతీష్ మరియు వెంకట్ నాయుడు తదితరులు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా రైల్వే సమస్యలపై ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ

ఢిల్లీలో కీలక భేటి - డోర్నకల్- మిర్యాలగూడ, డోర్నకల్ - గద్వాల రైల్వే లైన్ల అలైన్మెంట్ మార్చాలి

**ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయి పాలెం, మరిపెడ, మోతె మీదుగా ఏర్పాటు చేయండి**

ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈడీని కోరిన రామసహాయం

**రైల్వే నుంచి సానుకూల స్పందనతో త్వరలోనే పెండింగ్ పనులకు మోక్షం**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలపై ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్, సికింద్రాబాద్ రైల్వే జీఎంలను కలిసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) వికాస్ కుమార్ జైన్ ను కలిసి కీలక సమస్యలను వివరించారు. కొత్త రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందని ఎంపీ తెలిపారు.

**ప్రత్యామ్నాయ రైల్వే లైన్లు చేపట్టాల్సిందే..**
పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్ – మిర్యాలగూడ, డోర్నకల్ – గద్వాల రీ అలైన్మెంట్ల కోసం గతంలో పలు విజ్ఞాపనలు చేశామని, రైల్వే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారని గుర్తు చేశారు. సానుకూల స్పందన నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరి పెడ, మోతె మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. ఇందుకోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ నుంచి న్యూ గొల్లగూడెం మీదుగా జాతీయ రహదారి అంశం ప్రస్తావన, భూ మార్పిడి పై విన్నపంరోడ్డు విస్తరణకు కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి అవసరమని, ఈ భూమికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చేందుకు సిద్ధమని వివరించారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్ల నుంచి దక్షిణ మధ్య రైల్వేకు 2025, నవం బర్ 14న ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

# ఎంపిడిసిల్ , ద్వారా 33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు

## ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం - సంబరాల్లో రైతులు : ప్రవీణ్ టోనీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 09**
: తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులుసుమారు 3 కోట్ల 40 లక్షలతో పాపయిపల్లి,గోపాలరావు పల్లె, తాడూరు బెంద్రం పల్లె గ్రామాల రైతులకు, గృహ వినియోగధారులకు లో ఓల్టేజ్ సమస్య లేకుండా,నిత్యం నిరంతరం నాన్యమైన విద్యుత్ అందించడం కోసం 33/11కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగింది సెస్ పరిధి లోని గ్రామాలల్లో సంబరాల్లో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపిడిసిల్ ఎస్ఇ బిక్షపతి ధన్యవాదములు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలే ధ్యేయంగా ఈ ప్రాంతా రైంతగా సమస్యలు చిత్తశుద్ధి తో తీర్చడం లో ముందుండే స్థానిక నేత కేకే మహేందర్ రెడ్డి కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు , రాష్ట్ర మంత్రి వర్గ నాయకుల చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల్ల నర్సింగం గౌడ్ తాడురు సర్పంచ్ సధానందం, డైరెక్టర్స్ తిరుపతి రెడ్డి, పరుశురాం, శైలజ,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేల్పుల సాయి ప్రసాద్,మండల ఉపాధ్యక్షుల శ్రీకాంత గౌడ్ నాయకులు శ్రీరామ్, కిషన్,ప్రేమ్ రైతులు, నాయకులు పాల్గొన్నారు.బి

# పాలవరం అంగన్వాడీలో ఆరోగ్య లక్ష్మి కమిటీ తొలి సమావేశం



**అనంతగిరి ఏప్రిల్09 మీడియా టుడే –:** అనంతగిరి మండలం పాలవరం గ్రామంలోని అంగనవాడి కేంద్రంలో బుధవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల పోషణపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ , అంగనవాడి కేంద్రంలో అందిస్తున్న పోషకాహార నాణ్యత, సమయానికి పంపిణీ, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అధికారులు గర్భిణీలు,బాలింతలు నిరంతరం అంగనవాడి సేవలను వినియోగించుకోవాలని సూచిస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు పోషణపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అంగనవాడి టీచర్ సైదమ్మ, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో శుభ్రత మరింత మెరుగుపరచాలి: మున్సిపల్ చైర్ పర్సన్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 9 (మీడియా టుడే):**



మిర్యాలగూడలోని డంపింగ్ యార్డ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ సందర్శించారు. మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లతో కలిసి డంపింగ్ యార్డ్ నిర్వహణను పరిశీలిస్తూ, తడి చెత్త, పొడి చెత్త, ఇతర వ్యర్థాల వేరు చేసే విధానాన్ని తనిఖీ చేశారు. పరిశుభ్రత పరిరక్షణలో భాగంగా వ్యర్థాల సరైన నిర్వహణపై అధికారులకు సూచనలు అందిస్తూ, మున్సిపాలిటీ పరిధిలో శుభ్రత మరింత మెరుగుపర్చాలని ఆదేశించారు.

# ఎఫ్సీఐ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎంపిక



**మిర్యాలగూడ, ఏప్రిల్ 9 (మీడియా టుడే):** ఎఫ్సీఐ హమాలీ వర్కర్స్ యూనియన్ నాన్ డీపీఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య తెలిపారు. గురువారం స్థానిక ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో పాల్గొని మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియూసి కృషి చేస్తుందని, హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్మికులకు అండగా ఐఎన్టియూసి ఉండి పోరాడు తుందని తెలిపారు. అనంతరం ఐఎన్టియూసి హమాలీ వర్కర్స్ యూనియన్ ఎఫ్సీఐ నాన్ డీపీఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి విజయ్, ఉపాధ్యక్షులుగా డి రాందాస్, ప్రధాన కార్యదర్శిగా ఎం పాండు, కోశాధికారిగా ఎం బాలోజీ, కార్యదర్శిగా సైదులు, సహాయ కార్యదర్శిగా రమేష్, ప్రచార కార్యదర్శిగా నాగు లను ఎన్నుకోగా గౌరవ సలహాదారుడిగా అంబటి సోమయ్య, ముఖ్య సలహాదారుగా సజ్జల రవీందర్ రెడ్డి, సలహాదారుగా పరికే వెంకటేశ్వర్లు, సునీత భీమ్లా నాయక్ కు వ్యవహరించనున్నారు.

# మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు చలివేంద్రం ఏర్పాటు




**మిర్యాలగూడ, ఏప్రిల్ 9 (మీడియా టుడే):** టిఆర్ఈఎస్ఏ యూనియన్ మిర్యాలగూడ డివిజన్ వారి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన చలి వేంద్రంను సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలకు, సిబ్బందికి చలి వేంద్రం నందు ఏర్పాటు చేసిన నీటిని సబ్ కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఈఎస్ఏ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు బి హేమలత, కార్యవర్గ సభ్యులు, నాయబ్ తహసీల్దార్ చాంద్ పాషా, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాలిపెల్లి ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09** గాలిపెల్లి గ్రామం హరి హర దేవాలయంఆవరణలో హిందూ సమ్మేళనకార్యక్రమం ర్వహణకు సంబంధించి వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్ పాల్గొన్నారు. గాలిపల్లి ఉప మండలంలోని ఐదు గ్రామాల నుండి కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. హిందూ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించేందుకు హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. ఈ సమితి అధ్యక్షుడిగా గాలిపెల్లి గ్రామానికి చెందిన మల్లుగారి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోమటిరెడ్డి శ్రీనివాస్, కోశాధికారిగా అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మల్లు గారి దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ నెల 19వ తేదీ, ఆదివారం ఉదయం 9 గంటలకు హరి హర దేవాలయంలో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ఏప్రిల్ 9 మీడియా టుడే–:** మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాల యంలో. 2026బి 2027 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే ఉపాధి హామీ పనులకు సంబంధించిన అవగాహన సమావేశం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సత్యనారా యణ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు మేట్లకు తగు సూచనలు చేస్తూ ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే పని చేసే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జరిగే ఈ కార్యక్రమాన్ని జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులు ఈ ఆర్థిక సంవత్సరంలో 125 రోజులపాటు పని దినాలు ఉపయోగించుకునే అవకాశం ఉందని. అలాగే దినసరి కూలి 307 చొప్పున పొందే అవకాశం ఉందని. అలాగే పని కోసం దరఖాస్తు చేసుకున్న. ప్రతి ఒక్క లబ్ధిదారుడికి . అవసరమైన పని దినాలు కల్పిస్తామని ఇప్పటికే ఈ ఆర్థికసంవత్సరానికి సంబంధించిన పనుల జాబితా సిద్ధం చేశామని. రెండు మూడు రోజుల్లో .. పనులు ప్రారంభమ వుతా యని. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క గ్రూపుకు ప్రాధాన్యత క్రమంలో పని కల్పిస్తామని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు మేట్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి

**-ఏలూరి శ్రీనివాసరావు - భద్రాచలంలోని ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో**

**విలీనం చేయాలని కోరుతూ భద్రాచలం లో ఏప్రిల్ 13 వ తేదీన టీజీఈజేఏసీ అధ్వర్యములో 'అభ్యర్థన సదస్సు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రాచలం దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రం మరియు దాని పరి పరిసర ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామ పంచాయతీలను (పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం మరియు పిచ్చికలపాడు) తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని టీజీఈ జేఏసీ (టీజీజాక్ ) కోరుతున్నది. ఈ నేపథ్యంలో, ఈ నెల 13వ తేదీ, సోమవారం (ఏకాదశి) నాడు భద్రాచలంలోని పాత ఆర్ అండ్ బి బిల్డింగ్ మైదానంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భారీ "అభ్యర్థన సదస్సు" అన్ని ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులచే నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీల ప్రజలు వైద్య, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ సేవల కోసం వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు విలీనమైతేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు, ఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు (తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , భట్టి విక్రమార్క ), ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని, ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు ఏ విధంగా పోరాడారో, అదే స్ఫూర్తితో ఈ విలీనం కోసం కూడా పోరాడాలని ఇది కేవలం రాజకీయ అంశం కాదు, భద్రాద్రి రామయ్య భూములను కాపాడుకోవడం మరియు స్థానిక ప్రజల సౌకర్యం కోసం చేస్తున్న సామాజిక బాధ్యత అని, కేంద్ర ప్రభుత్వం మరియు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి, శాస్త్రీయంగా ఈ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యావత్తు ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు అందరూ ప్రజా ప్రతినిధులని ప్రజలని ప్రజా సంఘాలని ఉద్యమ సంఘాలని విద్యార్థి సంఘాలని జర్నలిస్టుల్ని ప్రొఫెషనల్స్ అందరిని కూడా మేము ఉద్యోగ సంఘాలుగా సమన్వయం చేయడానికి ఒక దండకి దారం ఎలా ఉంటుందో అలా పని చేసేవాళ్ళమే. మీరు ముందు ఉండి నడిపియాలి ఈ ఐదు పంచాయతీలు కూడా వస్తేనే సంపూర్ణమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి రాము రామాలయం డెవలప్ కావాలన్నా తెలంగాణ భవిష్యత్తు తూర్పు దిశగా పెరగాలన్న ఈ ఐదు గ్రామ పంచాయతీల కీలకం. ఈ ఐదు గ్రామ పంచాయతీలు కూడా సరైన రహదారులు గాని విద్యా వైద్య సౌకర్యాలు గాని ఇవన్నీ ఇబ్బందులు ఉన్నాయి వీటి పరిష్కారానికి ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలన్నారు. ఈ అభ్యర్థన సదస్సును విజయవంతం చేయవలసిందిగా అఖిల పక్ష నాయకులను, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను మరియు జర్నలిస్టు మిత్రులను ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజీఈజేఏసీ సాదరంగా ఆహ్వానిస్తోందని తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో భద్రాద్రి పునరేగీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజెఏసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య,హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు,యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్ , టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ బాధ్యులు బిక్కు, వెంకటరమణ, హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయకుమార్, మున్సిపల్ అసోసియేషన్ సుధాకర్ బుర్రి వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీరస్వామి, హెచ్ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు రుక్మారావు, జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ కొప్పిశెట్టి సురేష్, పెన్షనర్స్ అసోసియేషన్ వేణు, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ బుర్రి వినోద్ కుమార్, మార్కెటింగ్ అసోసియేషన్ ఆంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అస్లాం, సయ్యద్ జిలాని, టీజీవో నాయకులు సూరంపల్లి రాంబాబు, తిరుపతిరావు, శ్రీకాంత్ , తాజుద్దీన్, గోపాలకృష్ణ కృష్ణార్జున తిరుపతిరావు, టీఎన్జీఓస్ మహిళా విభాగం చైర్ పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు,కోణార్, విక్కిర్యాల శ్రీనివాస్, జెడ్ ఎస్ జైపాల్ మల్లోజు వెంకన్న , పొట్ట పెంజర రామయ్య, కెవి రమణ రవికుమార్ తాళ్లూరు చంద్రశేఖర్, గుడిపూడి శ్రీనివాస్, ఎంవీ వీరయ్య, దుర్గాప్రసాద్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, గజ్జల మృదుల ఎర్ర రమేష్, అజ్మత్ బెగ్, గఫూర్, లింగం సురేష్ , టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, ఉద్యోగులు సకల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 9:** మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ మరియు ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు. నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు , రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణశీ రాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలం పరిశీలన



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్09:**
మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్తలం ను స్తానిక ఎమ్మెల్యే యశ్వస్విని రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు గురువారం రోజు స్తలం ను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్ స్తానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ త్వరలో పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. కొడకండ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సహకారం తో కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబం ఆడబిడ్డ వివాహనికి టేకు మంచాలు అందించిన : బెంద్రం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 09 :**
ఇల్లంతకుంట మండల ముస్కానిపేట గ్రామంలో పేద కుటుంబ ఆడబిడ్డ వివాహనికి పది వేల రూపాయల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ముస్కానిపేట గ్రామంలో పేద కుటుంబం సిరవేణి. నర్సయ్య యాదవ్ - దేవవ్వ పుత్రిక అఖిల - పరమేశ్వర యాదవ్ వివాహనికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను BTR (Bendram Thirupathi Reddy FOUNDTION) బి టీ ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు, అన్ని గ్రామాలలోనీ యువకులు ,సేవా ప్రతినిధులు సమాచారం అందిచలన్నారు.ఈ సహాయ పుణ్య సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు బద్దం.రమణ రెడ్డి , సింగిరెడ్డి.రాజు రెడ్డి , ఇట్టిరెడ్డి.లక్ష్మారెడ్డి , శిరవేని. అంజయ్య , బొంగోని. ప్రశాంత్ గౌడ్ గుడెల్లి. హరీష్ , కవేటి. అజయ్ సవనపెల్లి.శంకర్, పుణ్ణం.కనుకయ్య మచ్చ.కుమార్ మచ్చ.బాబు , మహేష్ నూతన వధువరులను ఆశీర్వదించారు

## రక్షణ మన చేతుల్లోనే - ఎయిడ్స్‌ను పారద్రోలుదాం



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 9 )**
ఈరోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్య క్రమంలోసర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మరియు ఉప సర్పంచ్ సంజీవ,పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్,మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా అసురక్షిత లైంగిక ప్రక్రియల వలన ఈ వ్యాధి సోకుతుందని అన్నారు మరియు అసురక్షితమైన రక్తమార్పిడి వలన అదేవిధంగా ఒకరికి వాడిన సిరంజిలను మరొకరికి వాడటం వలన వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధికి సంబంధించిన పరీక్షలను ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వీరికి జిల్లా ఆసుపత్రిలో ఏ ఆర్ టీ ట్రీట్మెంట్ కు సంబంధించిన మందులను ఉచితంగాఇవ్వడం జరుగుతుందన్నారు తదుపరి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్రమిత వ్యాధులకు సంబంధించిన ఎన్ సీడీ క్యాంపును నిర్వహించ టం జరిగింది. బీపీ షుగర్ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ అశోక్ సి హెచ్ ఓ నరసింహ సూపర్వైజర్స్ ఏన్ .అంజయ్య గౌడ్,వెంకటరమణ సెక్రటరీ నాగేశ్వరరావు వెంకన్న నర్సిరెడ్డి ఏఎన్ఎం కవిత అంజలి అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి భవిష్యత్‌కి బంగారు బాట వేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఏప్రిల్ 09**
చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అందులో నైపుణ్యతను పొంది మీ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులకు బోధించారు. గురువారం కూకట్ పల్లి మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ (బాలురు) స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ని సందర్శించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేసారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న బోధన పై ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు మీకు ఇష్టమైన స్పోర్ట్స్, గేమ్స్, మీ అభిరుచులలో కూడా మీ ప్రతిభను బయటపెట్టి అందులో కూడా మీరు రాణించేలా మీకు అవసరమైన శిక్షణను అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. మీ పై మీకు ఆత్మవిశ్వాసం ఉండాలని, బిడియాన్ని వదిలి మీకు తెలిసిన విషయాన్ని నలుగురిలో మాట్లాడగలగాలని అప్పుడు మీ పై మీకు నమ్మకం కలుగుతుందన్నారు. చదువుతో పాటు మారుతున్న టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకొని ఎక్కువ శ్రమ పడకుండా స్మార్ట్ వర్క్ చేయాలని తద్వారా టైమ్ సేవ్ అవుతుందన్నారు. ప్రస్తుతం చాట్ జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటి వంటి ఎఐ టూల్స్ ఎక్కువగా వినియోగించడం



జరుగుతుందన్నారు. ఎఐ టూల్స్ ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రొగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకోండి, అవి మీ భవిష్యత్తు ప్రయత్నాలలో ఎల్లప్పుడూ తోడ్పడతాయని, ఆత్మవిశ్వాసంతో ఉండాలంటే మీకు సబ్జెక్ట్ మీద అవగాహన ఉండాలని, సబ్జెక్ట్ అంటే కేవలం అకాడమిక్స్ మాత్రమే కాదని, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకొని ఆ అంశం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి తహాసీల్దార్ స్వామి, ప్రిన్సిపల్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలి

**మెరుగైన వైద్యం అందించాలి- ఆరోగ్య అవగాహన కల్పించాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ర్యాలీ అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా అన్ని ప్రభుత్వ దవాఖానల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, రోగులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఇంకా మెరుగైన వైద్య సేవల కోసం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఎయిడ్స్ నియంత్రణపై అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్యం, మందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ట్రాన్స్ జెండర్స్ కోసం ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ , రజిత , జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ మాసం' తల్లులకు అవగాహన

### అంగన్వాడి సూపర్వైజర్ పి. రేవతి


**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 9)**
పిల్లల ఆరోగ్య రక్షణే పోషణ మాస లక్ష్యం ప్రభుత్వం పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించాలని, మరియు పిల్లలను ఆరోగ్యకరంగా ఉంచాలనే సంకల్పంతోనే ప్రతి సంవత్సరం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తు ందని,ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోపరుచుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ పి రేవతి కోరారు.హుజూర్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీ లిఖిత, ఆదేశాల మేరకు ఈరోజు గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించినారు.ముఖ్యంగా ప్రసవించిన గంటలోపు ముర్రు పాలను త్రాగించడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంపొందించవచ్చునని, మరియు పాలిచ్చేటప్పుడు తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసినారు. పిల్లలలో మెదడు వికాసాన్ని పెంపొందించడం, పిల్లలు ఆరోగ్యకరంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార



నియమాలను గురించి వివరించడం జరిగింది.పిల్లలలో పోషకాహార లోపాన్ని గుర్తించిన వారికి అంగన్వాడీల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించటంతో పాటు స్థానికంగా దొరికే ఆహారం గురించి కూడా అవగాహన కల్పించి సూచనలు సలహాలను ఇచ్చినారు.. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, గర్భిణీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

## రామవరం మిషన్ భగీరథ పనుల పట్ల అధికారులు అలసత్వాన్ని వీడాలి

**తక్షణమే నూతన ట్యాంకును వినియోగంలోకి తేవాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా**



**కొత్తగూడెం: ఏప్రిల్ 9 (మీడియా టుడే )**
రామవరం ప్రాంతానికి యుద్ధ ప్రాతిపదికన మంచినీళ్లు అందించాలని ప్రజల దాహార్తిని తీర్చడంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా డిమాండ్ చేశారు గురువారం రామవరంలోని కిన్నెరసాని, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను, నూతన ట్యాంకులను సిపిఐ ప్రతినిధి బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రూ. 125 కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని మంజూరు చేయించి ప్రజలకు నీటి కష్టాలు తీర్చాలని కృతనిశ్చయంతో ఉంటే అధికారుల అలసత్వం వల్ల పనులు జాప్యం అవుతున్నాయని మండిపడ్డారు. తక్షణమే పనులు పూర్తి చేసి నూతన ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఈ విషయమై ఎమ్మెల్యే ఇప్పటికే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పాత కిన్నెరసాని ట్యాంక్ ద్వారా సాయంత్రానికి నీళ్లు అందించాలని అవాంతరాలు కలగకుండా స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పైప్‌లైన్ల కోసం తవ్విన శిథిలమైన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలని ఆయన అధికారులను కోరారు. ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, కార్పొరేటర్లు సుధాకర్ రాజు, మునిగడప పద్మ, ఎర్రబెల్లి శంకర్, నాయకులు మద్రి గోపి, యూసుఫ్, మాటేటి గోపాల్, నగేష్, రమేష్, అంకుష్, గంటాడి కోటేశ్వరరావు, దుర్గయ్య, నాగరాజు, శివ, రాజు, జగ్గు, చందు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం



**నడిగూడెం, ఏప్రిల్ 9 ( మీడియా టుడే):-**
మండల కేంద్రంలోని 11కేవీ నడిగూడెం టౌన్ ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఎన్‌పీడీసీఎల్ నడిగూడెం ఏఈ శ్రీ ఎస్.వి. గణేష్ తెలిపిన ప్రకారం ఈ పనులు శుక్రవారం ఉదయం జరుగనున్నాయి .కావున: నడిగూడెం టౌన్ పరిధిలోని వినియోగదారులకు ఉదయం 8 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు స్టేషనరీ పంపిణీ




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 9 )**
లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి,అధ్యక్షతన ఎంపీపీస్ పొనుగోడు పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, స్టేషనరీ సామగ్రి మరియు పెన్నులు క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ ,ఆర్థిక సహకారం తో ఈరోజు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, కందిబండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించడం లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్,,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెవ్వవెంకటరెడ్డి ఉపాధ్యాయులు బసవకోటేశ్వరరావు సందీప్ ఉపాధ్యబృదం ,తదితరులు పాల్గొన్నారు.

## జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా గోడపత్రిక ఆవిష్కరణ

**విద్యార్థి ఉద్యమాలకు జార్జి రెడ్డి స్ఫూర్తి**

**- సామాజిక అన్యాయాలపై పోరాటానికి పిలుపు**

**- నేతల చైతన్య ప్రసంగాలు**




**ఉప్పల్, ఏప్రిల్ 9 (మీడియా టుడే ప్రతినిధి):**
జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా సనత్‌నగర్ బీసీ గర్ల్స్ హాస్టల్‌లో పీడీఎస్యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి కె. వంశీ కుమార్ అధ్యక్షత వహించారు. పీడీఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. గణేష్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ, కొన్ని మరణాలు చరిత్రను సృష్టిస్తాయని, మరికొన్ని మరణాలు కాలగర్భంలో కలిసిపోతాయని అన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే మరణాల కోవలో కామ్రేడ్ జార్జి రెడ్డి స్థానం ఉందని పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో మతోన్మాద, గుండా శక్తులకు వ్యతిరేకంగా పోరాడ...

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కల్వకుర్తి గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థిని ఎంపిక

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 09**




ఇటీవల జరిగిన అండర్-20 (ఖ-20) రంగారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ సీఓఈ (బాలికల) కల్వకుర్తి విద్యార్థిని ఈ. సింధు అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆమె 400 మీటర్లు మరియు 800 మీటర్ల పరుగు పందట్లల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతకాలను సాధించింది.ఈ విజయంతో సింధు ఈ నెల 11 మరియు 12 తేదీల్లో హన్మకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. తమ విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల ప్రిన్సిపాల్ శ్రీమతి స్వరూప, వైస్ ప్రిన్సిపాల్స్ ప్రీతి ఠ విజయ, పీడీ ఠ పీఈటీ నిర్మల మరియు అనిత ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. సింధు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల బృందం మరియు సిబ్బంది ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నాం

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క -చివరి ఆయకట్టు వరకు సాగునీరు సరఫరా లక్ష్యం**

**-కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణకు రూ. 36.50 కోట్లు -నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు**

**-ఎర్రుపాలెంను మోడల్ మండలంగా అభివృద్ధి -జూన్ 2 నుంచి 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా అమలు.**

**-కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**



**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క గురువారం ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో రూ. 36 కోట్ల 50 లక్షల వ్యయంతో 4200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, కట్టలేరు ప్రాజెక్టు కాల క్రమేణా కాలువలు దెబ్బతినడం వల్ల రైతులకు నీరు సక్రమంగా చేరడం లేదని, చివరి రైతు వరకు నీరు అందించేందుకు ఆధునీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు.కట్టలేరు, వైరా నది, మున్నేరు మూడు నదుల నీటి ప్రవాహాలు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించలేకపోయామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైనే దృష్టి పెట్టి ఈ ప్రాంత సమస్యలను పట్టించు కోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కట్టలేరు కాలువల లైనింగ్ పనులకు 36.50 కోట్లు మంజూరు చేసి చివరి రైతు వరకు నీరు చేరేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎర్రుపాలెం ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్ ఎస్ పి ) క్రింద కూడా సాగు ఉన్నప్పటికీ జోన్-3లో నీరు సరిగ్గా అందడం లేదని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదించినా గత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసిందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల ప్రాంతం నష్టపోయిందని తెలిపారు. జవహర్ లింక్ కాలువతో గోదావరి నీటిని ఎన్ఎస్పీతో అనుసంధానం చేసామని చెప్పారు. నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కాలువల ఆధునీకరణను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వ్యవసాయ అభివృద్ధితో పాటు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు డైట్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. ఎర్రుపాలెంను మోడల్ మండలంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.రాబోయే జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా అమలు చేస్తామని, ఫైన్ రైస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. టెక్నికల్ విద్యను అభివృద్ధి చేయడంతో పాటు ఏటిసి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, పాలు, జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు విజయవంతం

**కొత్తగూడెం ఏప్రిల్ 9 (మీడియా టుడే)**



స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాల తన విద్యా సేవలో 25వ సంవత్సరాలను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా విజయోత్సవ సంబరాలు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు గారు హాజరై విద్యారంగంలో చేసిన సేవలను గుర్తు చేశారు, విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగితే విజయాలు తలుపు తడతాయన్నారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నయీమ్ పాషా మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రతి విద్యా సంవత్సరంలో గోల్డ్ మెడల్స్ సాధించడమే కాకుండా క్రీడల్లో నైపుణ్యాన్ని కనబరుస్తున్నారు చెప్పారు,డైరెక్టర్ శ్రీరాముని చలపతిరావు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి మారుతున్న సమాజానికి అనుగుణంగా జీవించాలని



కోరారు ఈ వేడుకలలో ఆకర్షణీయంగా ఈటీవీ పాడుతా తీయగా ఫేమ్ లక్ష్మీ శ్రావణి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమం తమ కళలతో పాటలతో విద్యార్థులు ఉత్సాహపరుస్తూ వేడుకలకు మరింత శోభన తెచ్చారు ప్రసంగాల అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఉత్సాహ పరిచాయి ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ టాపర్స్ కి ముఖ్య అతిథులు చేతులు మీదుగా జ్ఞాపికలను అందజేశారు ఈ కార్యక్రమంలో మరో అతిథి మండవ సుబ్బారావు , వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పిడి కాసి మల్ల రమేష్ అధ్యాపకులు భద్రు రఫీ వేణు శ్రీనివాస్ మాధురి భారతి జ్యోతి ప్రగతి జహేద షర్మిల తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

**యాజమాన్య ఎత్తుగడలను ఉద్యోగులు ఐక్యంగా తిప్పి కొట్టాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**




**కొత్తగూడెం : ఏప్రిల్ 9 (మీడియా టుడే)**
విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్లు కేటగిరీగా ఏర్పడినప్పటి నుండి వారికి ఎపిఎస్ఇబి రెగ్యులేషన్స్ వర్తింపజేయాలని, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆ కార్మికులు కోరుతున్నారనీ కానీ వీరి డిమాండ్లను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు. అసలు ఆర్టిజన్ కార్మికులు అంటే ఎవరో నాకు తెలియదు అని ముఖ్యమంత్రి అనడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఎవరు తెలియదు అనడం వారి దాటివేత ధోరణికి నిదర్శనమని అన్నారు. కార్మికులు కేవలం తమ పర్మినెంట్ కోసమే కాకుండా విద్యుత్ సంస్థ మనుగడ కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యుత్ సంస్కరణల వలన విద్యుత్ సంస్థలు ప్రైవేటుపరం అయి కార్మికుల ఉద్యోగాలు కూడా ప్రమాదం ఏర్పడుతుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. న్యాయమైన సమస్యలపై ప్రారంభమైన ఆర్టిజన్ల సమ్మెకు మద్దతుగా నిలవాలని విద్యుత్ సంస్థలోని పర్మినెంట్ ఉద్యోగులను,ప్రజానీకాన్ని విజ్ఞప్తి చేశారు.అత్యంత కీలక రంగంలో కీలక సమయంలో జరుగుతున్న ఈ సమ్మెలో ఒక కేటగిరీ కార్మికులకు వ్యతిరేకంగా ఇంకొక కేటగిరీ కార్మికులను ఎగదోసే యాజమాన్య ఎత్తుగడలను విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం అనేక రకాల కుట్రలు అనే అవకాశం ఉందని వీటిని కార్మికులు చైతన్యవంతంగా ఐక్యతతో తిప్పికొట్టాలని అన్నారు.గతంలోలాగే ఆర్టిజన్ల స్థానంలో శాశ్వత ఉద్యోగులకు డ్యూటీలు వేసేప్రమాదమున్నది.ఇప్పటికే ఆ ప్రయత్నాలు ప్రారంభమైనాయనీ ఈ పరిస్థితుల్లో విద్యుత్ రంగంలోని ఉద్యోగులందరూ మరింత ఐక్యతతో యాజమాన్య ఎత్తుగడలను ఎదుర్కోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకం కూడా విద్యుత్ ఆర్టిజన్ల న్యాయమైన సమ్మెను ఆదరించాలని, వారికి మద్దతుగా నిలవాలని కోరారు. సమ్మె విజయవంతం అయ్యేవరకు సిపిఎం కార్మికులకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు జునుమాల నగేష్ నాగకృష్ణ ఇరవై ఒకటవ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి నాయకులు గండమాల భాస్కర్ శ్రీకాంత్ చింతలపూడి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులుపరామర్శ

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 9)**



ఈరోజు గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామానికి చెందిన గుగులోతు లాలు నాయక్ ఇటీవల కాలం రోడ్డు ప్రమాదంలో గాయపడిన కారణంగా ఈ రోజున వారి స్వగృహానికి వెళ్లి బిఆర్ఎస్ నాయకులు పరామర్శించినారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హుజూర్నగర్ వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లానాయక్ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ నాయకులు బాలు నాయక్ నరేందర్ నాయక్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోటయ్యనాగు నాయక్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ కౌన్సిలర్ నాజియా మక్బూల్**

**18వ వార్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 09**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ పేర్కొన్నారు .గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డులో ఉన్న పాత మున్సిపాలిటీ కార్యాలయంలోని బస్తీ దవాఖానలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్, లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్,జ్వరం వంటి సామాన్య రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అన్యుహ స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు రేష్మబేగం,వైద్య శిబిరం,బస్తీ దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు,ఆశవర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ డివిజన్ లో 27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**మాట ఇచ్చా ... ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ...**

**మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**

**కార్పొరేటర్ ను అభినందించిన బస్తీ వాసులు**



**ఉప్పల్, ఏప్రిల్ 09(మీడియా టుడే ప్రతినిధి)**

:బీరప్ప గడ్డ డివిజన్ లో తేనె లక్ష్మీనరసింహ ఆలయం పక్కన వీధిలో మరియు సత్యనారాయణ కిరాణా షాప్ పక్కన వీధిలో 27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు.అదేవిధంగా కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగ రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారి కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, ఎద్దుల కొండల్ రెడ్డి, గోపు ఆనంద్, ఇంద్రసేనారెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బీరప్ప గడ్డ బాలు,శ్యామ్,బంటి గౌడ్, బస్తీ వాసులు సత్యనారాయణ, రాజ్,గణేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతు పొలం బాట

## రైతుల వద్దకే విద్యుత్ అధికారులు




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**

రైతుల వద్దకే విద్యుత్ అధికారులు "రైతు పొలం బాట" కార్యక్రమం ద్వారా రైతుల సమస్యల పరిష్కారం ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్ నేతృత్వంలో పాపయ్యపల్లి గ్రామంలో విజయవంతం గా నిర్వహణ. కార్యక్రమం రైతులకు మరింత చేరువగా అయ్యి వారి విద్యుత్ సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం అందించేందుకు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) చేపట్టిన "రైతు పొలం బాట" కార్యక్రమం అత్యంత ప్రభావవంతంగా నిర్వహించబడుతోందని ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి సెక్షన్ పరిధిలో పాపయ్యపల్లి గ్రామంలో గురువారం ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది . రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) బి. బిక్షపతి తో కలిసి చీఫ్ ఇంజనీర్ , అశోక్ స్వయంగా పొలాల వద్దకు వెళ్లి రైతులతో ముఖాముఖి సంభాషించారు. ఉన్నతాధికారులు స్వయంగా పొలాల వద్దకు రావడం చూసిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జూనియర్ ఇంజనీర్లు,లైన్‌మెన్‌లు పాల్గొన్నారు : ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ తక్షణ సేవలు: కార్యక్రమంలో భాగంగా పాపయ్యపల్లి గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణను సిబ్బంది అక్కడికక్కడే చేపట్టారు ట్రాన్స్‌ఫార్మర్ పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులను తక్షణమే నిర్వహించారు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందేలా చూడడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేశారు. భద్రత, అవగాహన రైతులకు మార్గదర్శనం: ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన చీఫ్ ఇంజనీర్ అశోక్, వ్యవసాయ విద్యుత్ సరఫరా, భద్రతా చర్యలు, విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ ప్రమాదాల నుండి తమను తాము ఎలా కాపాడుకోవాలో ఆచరణాత్మక సూచనలు అందించారు.క్షేత్రస్థాయిలో గుర్తించిన ప్రమాదకర పరిస్థితులైన లూజ్ లైన్లు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తక్షణమే సరిదిద్దడం, వంగినవిద్యుత్ స్థంభాలను సరి చేయడం,తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తుపెంచడం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే సరిచేస్తున్నామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ పనులలో ఏ మాత్రం జాప్యం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.స్వయంగా విద్యుత్ పనులు చేయవద్దు : ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు స్వయంగా విద్యుత్ కనెక్షన్లు మార్చడం, వైర్లు సరిచేయడం లేదా ట్రాన్స్‌ఫార్మర్లను ముట్టుకోవడం చేయకూడదని చీఫ్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని, లేదా ఎన్పీడీసీఎల్ టోల్‌ఫ్రీ నంబర్ 1912కు వెంటనే కాల్ చేయాలని కోరారు. అజాగ్రత్తగా వ్యవహరించడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు.రైతులకు చేరువగా ఎన్పీడీసీఎల్ -- ముందుకు సాగే నిబద్ధత : విద్యుత్ సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా, నిరంతరాయంగా, నాణ్యంగా అందించడం తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని చీఫ్ ఇంజనీర్ అశోక్ స్పష్టం చేశారు. "రైతు పొలం బాట" వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అన్నదాతలకు మరింత చేరువై, వారి సమస్యలను అర్థం చేసుకుని, తక్షణ పరిష్కారం అందిస్తూ ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహిస్తామని, ఒక్క రైతు సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకుండా ఉండదని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ ఎన్ . అంజయ్య, ఏ.డి .ఈ గోపినాధ్ , అసిస్టెంట్ ఇంజనీర్ మధుకర్ , జూనియర్ ఇంజనీర్లు, లైన్‌మెన్‌లు, స్థానిక రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# " వనజీవి రామయ్య" చిత్ర బృందానికి ఘనంగా సన్మానం

## -ఖమ్మం జిల్లా అటవీశాఖ

**మీడియా టుడే ?ఖమ్మంజిల్లా ప్రతినిధి :**

జిల్లా అటవీ శాఖాధికారి (డి ఎఫ్ ఓ ) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్ నేతృత్వంలో, వాసవిక్ సేవా ఫౌండేషన్ సహకారంతో "వనజీవి రామయ్య" చిత్ర బృందాన్ని గౌరవిస్తూ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి సర్కిల్ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (సీసీఫ్ ) డాక్టర్ డి. భీమా నాయక్, ఐ ఎఫ్ ఎస్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య తన జీవితాన్ని నిస్వార్థంగా ప్రకృతి రక్షణకు అంకితం చేశారని, ఇది ఖమ్మం జిల్లాకే కాక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు. ఆయన పర్యావరణ ప్రస్థానంలో కుటుంబ సభ్యుల సహకారం అభినందనీయమన్నారు. ముఖ్యంగా తాను పెంచిన విలువైన ఎర్రచందనం చెట్లను ప్రభుత్వానికి అప్పగించడం ద్వారా రామయ్య గారు తన ప్రజా శ్రేయస్సు పట్ల ఉన్న నిబద్ధతను చాటుకున్నారని గుర్తుచేశారు.?గౌరవ అతిథిగా విచ్చేసిన మున్సిపల్ మేయర్ నీరజ మాట్లాడుతూ, రామయ్య విజయంలో ఆయన భార్య జానకమ్మ వారి కృషి మరువలేనిదని అన్నారు. జానకమ్మ కి పెన్షన్ సౌకర్యం కల్పించే విషయంపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తానని ఆమె హామీ ఇచ్చారు. మరో అతిథి, అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రామయ్య జీవిత కథను స్ఫూర్తిదాయకమైన సందేశాత్మక చిత్రంగా మలుస్తున్న చిత్ర బృందాన్ని అభినందించారు.?ఖమ్మం జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా ఖమ్మంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ మరియు వికారాబాద్ అటవీ ప్రాంతాల్లో షూటింగ్ కోసం అటవీ శాఖ తరపున పూర్తి సహకారం అందించామని తెలిపారు. ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలు రామయ్య జీవితం నుండి స్ఫూర్తి పొంది మొక్కలు నాటడం, వన్యప్రాణులను రక్షించడాన్ని బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సినిమా ముహూర్తపు షాట్ ఫోటోను



డీఎఫ్ఓ కి జ్ఞాపికగా అందజేశారు.?గద్దర్ అవార్డు - 2025: ఉత్తమ షార్ట్ ఫిలిం విభాగంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డు - 2025 గెలుచుకున్న సందర్భంగా చిత్ర బృందాన్ని సత్కరించారు.?ఈ కార్యక్రమంలో దర్శకుడు మరియు నంది అవార్డు గ్రహీత వేముగంటి, నిర్మాతలు నిడిగొండ నరేష్ కుమార్ మరియు లింగంపల్లి చంద్రశేఖర్, ప్రముఖ నటుడు బ్రహ్మాజీ (వనజీవి రామయ్య పాత్రధారి), నటి నాగరాణి (జనకమ్మ పాత్రధారి), సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ మరియు ఛాయాగ్రాహకుడు తోట వి. రమణ పాల్గొని, వారికి శాలువాలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. శ్రీ టి. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రామయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, జానకమ్మ కి పెన్షన్ అందేలా చూడాలని అధికారులను కోరారు.?దర్శకుడు వేముగంటి మరియు చిత్ర బృందం తమకు అడుగడుగునా సహకరించిన డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మునగాల మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన మండల కమిటీ ఎన్నిక



**మునగాల ఏప్రిల్ 9 మీడియా టుడే-:**

మునగాల మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మునగాల మండల నూతన కమిటీని జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దంరాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజి,మునగాల మండల అధ్యక్షుడు వసంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మునగాల మండల టౌన్ అధ్యక్షుడిగా వేట అశోక్, మండల ఉపాధ్యక్షుడిగా గడ్డం వినోద్, జనరల్ సెక్రెటరీ చిర్ర వివేక్, జాయింట్ సెక్రెటరీ చిర్ర ప్రవీణ్, ట్రెజరర్ మహేందర్ వీరిని మండల నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దం రాజు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. మునగాల మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తున్న కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మండల కమిటీ ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా మండల కమిటీకి పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజి మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 అధ్యక్షుడు డాక్టర్ నవీన్ తేజ ఆదేశాల మేరకు ఆయా మండల కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మునగాల నూతన మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మునగాల మండలంలో ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినారు. అనంతరం జిల్లా పొలిటికల్ కన్వీనర్ బద్దం రాజు కృష్ణ ప్రసాద్, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజీలను మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ 09:**
ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి రెడ్డి సిఫారసుతో పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన మహంకాళి విజయ్ కుమార్ ఇటీవల హాస్పిటల్ లో చికిత్స చేసుకోగా మంజూరైన సీఎమ్ఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ గ్రామా పార్టీ అధ్యక్షులు మద్దెల బిక్షపతి, దుబ్బాక భాస్కర్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ వల్లూరి సైదులుడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వల్లూరి రామస్వామి మరియు ఉపసర్పంచ్ వెంకటయ్య లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు, గ్రామా ప్రజలు పాల్గొన్నారు

## ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేయించిన సర్పంచ్ బొల్లికొండ జయరాజ్

**అనంతగిరి, ఏప్రిల్ 09 (మీడియా టుడే)–:**



అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ మోటార్ల ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదని తెలుసుకున్న సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ గురువారం రోజున మరమ్మత్తులు చేయించి. వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్మెన్ పి శ్రీను,లైన్మెన్ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు నెంబర్ గ్రామ సిబ్బంది రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**
సబ్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాలను గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఎన్పీడీసీఎల్ సీఈ అశోక్ తో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు.పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఐడీఓసీలో జయంతి వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ,ఏప్రిల్ 09**
ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించను న్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 14వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జయంతి వేడుకల పోస్టర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావుతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

# అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి


**రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కా చర్యలు తీసుకోవాలి**

**డ్రైవర్లకు వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్ అలైవ్**

**కార్యక్రమాలపై వీసీ ద్వారా అవగాహన, సమీక్ష - హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 9**
: పోలీస్ శాఖ, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ మిగతా అన్ని శాఖలు సమన్వయంతో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 13 వ తేదీ... నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించ నున్న లిఅరైవ్ అలైవ్ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి వివిధ శాఖల ఉన్నాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతి చెందుతున్నారని వెల్లడించారు. ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తుందని వివరించారు.ఈ నెల 13వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం సామాజిక బాధ్యతని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కా చర్యలు తీసుకోవాలని, బ్లాక్ స్పాట్స్, ప్రమాద జంక్షన్లు గుర్తించాలని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ, స్కూల్ బస్, ఆటో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో సీటు బెల్ట్ పెట్టుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8 నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

### షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో జిల్లాలో షెడ్యూల్ ప్రకారం అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేదీ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించాలని, తప్పకుండా ధరించేలా చూడాలని సూచించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్ పై శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీశాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, ఆర్టీసీ డిపో మేనేజర్లు ప్రకాశరావు, శ్రీనివాస్, ఆర్ అండ్ బీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలో తిరిగేవారు ఎండ తీవ్రతతో, వడదెబ్బ ముప్పు

**ఎండలు 38-46 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి**

**వడదెబ్బ తగిలిన వారు చల్లని పానీయాలు తాగకూడదు,**

**ఇంట్లో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు,**



**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 9**
చిన్నంబావి మండల కేంద్రంలోని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు ఇప్పటికే 35 నుండి 46 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండల భయంతో ప్రజలు బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. దీని కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితమయ్యారు. అయితే, ఇంట్లో ఉన్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండతో పాటు, వేడిగాలులు కూడా పెరిగాయి. దీని కారణంగా, గది ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇంటి లోపల ఉన్నవారు కూడా వడదెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగ. పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై వేడి గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అందుకే ఇంట్లో ఉన్నప్పుడు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఎండ కారణంగా గది ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. సాధారణంగా, గది ఉష్ణోగ్రతలు 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండాలి. కానీ ప్రస్తుతం, గది ఉష్ణోగ్రతలు 36 నుండి 46 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీని కారణంగా, గది వేడెక్కుతుంది మరియు ఆ ప్రభావం శరీరంపై కనిపిస్తుంది. శరీరాన్ని చల్లబరచడానికి, శరీరంలోని నీరు విడుదల అవుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్ మరియు వడదెబ్బ వస్తుంది. బయటకు వెళ్ళినప్పుడు ఇండోర్ హీట్ స్ట్రోక్ ఎంత ప్రమాదకరమో వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుకైన గదులలో కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచవద్దు. మీరు వాటిని మూసివేసి ఉంచితే ఉష్ణోగ్రత పెరుగుతుంది. కిటికీలు మరియు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలి. వేడి గాలి లోపలికి రాకుండా తడి కర్టెన్లు వేయాలి. గది ఉష్ణోగ్రత పెరిగితే, దానిని చల్లబరచడానికి ఫ్యాన్లు, ఏసీలు మరియు కూలర్లు ఆన్ చేయాలి. గది ఉష్ణోగ్రత 25 మరియు 30 డిగ్రీల మధ్య ఉండాలి. పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ముఖ్యంగా ఇండోర్ హీట్ స్ట్రోక్కు గురవుతారు. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోకూడదని సూచించబడింది. తీవ్రమైన ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గది ఉష్ణోగ్రత 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోండి. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. రోజుకు కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్ దుస్తులు ధరించాలి. కిటికీలు మరియు తలుపులు తెరిచి ఉంచాలి. నేరుగా వేడి గాలి లోపలికి రాకుండా కర్టెన్లు కట్టాలి. అవసరమైతే, చల్లని గాలి కోసం తడి కర్టెన్లు, థర్మోకోల్ మరియు షీట్లను కిటికీలకు కట్టాలి. వృద్ధులు ఎక్కువగా మజ్జిగ మరియు నిమ్మరసం తీసుకోవాలి. వడదెబ్బకు గురైన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్ల రసాలు తీసుకోవాలి. వడదెబ్బకు కూల్ డ్రింక్స్ అస్సలు తాగవద్దు. వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. మీరు వడదెబ్బకు గురైతే, మీ శరీరాన్ని తడి గుడ్డతో తుడవండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారెన్‌హీట్ దాటితే, చెమట రూపంలో నీరు పోతుంది. దీనివల్ల వ్యక్తి డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు, వడదెబ్బకు గురైన వ్యక్తి కోమాలోకి కూడా వెళ్ళవచ్చు. మీ ఇంటిని వీలైనంత చల్లగా ఉంచండి. ప్రతిరోజూ కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. డీహైడ్రేషన్‌తో బాధపడుతున్న వ్యక్తులు శీతల పానీయాలను తినకుండా ఉండాలి మరియు నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మరియు ఓఆర్ఎస్ వంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఈ సందర్భంగా ప్రజలను కోరారు

# అంబేద్కర్ ఆశయాల సాధనకు పునరంకితం కావాలి

**చింతగుట్టలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**



అంబేద్కర్ ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ మార్గమే అందరికీ అనుసరణీయమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికీ సమాజం లో కుల వివక్షత కొనసాగడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. దళితులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. విద్య తోనే మనిషి పరిపూర్ణత చేకూరుతుందని, అది ఉన్నప్పుడే అంబేద్కర్ ఆశయాలు ,ఆయన కలలు సాకారం చేసుకోగలుగుతామన్నారు. పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకత శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల తాసిల్దార్ సురేఖ, అంబేద్కర్ సంఘం జాతీయ కన్వీనర్ మామిడిపల్లి బాబయ్య, జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల శంకర్, చింతగుట్ట గ్రామ సర్పంచ్ కర్ర చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొండ్ర స్వరూప, ఉప సర్పంచ్ ఆడెపు సుధాకర్, దళిత సంఘాల నాయకులు అల్వాల కోటి, ఆంజనేయులు బొంకూరు శంకర్ నాగేందర్, సమ్మయ్య, గౌరమ్మ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేసిన

# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**అంతరాలు లేని ఆదర్శ సమాజం విద్య ద్వారానే సాధ్యం**

**రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**





**మీడియా టుడే మధిర:**
అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకుని బాగా ఎదగాలని కేవలం అక్షరంతోనే అంతరాలు లేని ఆదర్శ సమాజం సాధ్యమవుతుందని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 311 మంది బాలురకు 212 మంది బాలికలకు మరియు జూనియర్ కళాశాల నుండి 120 మంది బాలబాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచిత సైకిల్ ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేల ద్వారా స్పష్టమైందని తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ అర్ధాకలతో బడికి పోకూడదు పోయిన విద్యార్థి సరిగా పాఠాలను అర్థం చేసుకోలేడు చదువుపై ఏకాగ్రత చూపలేడు ఉపాధ్యాయులు చెప్పే పాటలు విద్యార్థులు మనసుకు ఎక్కవనే విషయాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోనే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థులకు రానున్న జూన్ నుంచి అల్పాహారం పథకం ప్రారంభించనున్నట్లు ప్రకటించారువచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు కూడా ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు పాటు అధికారంలో ఉండి సమృద్ధిగా ఉన్న రాష్ట్ర వనరులను ప్రణాళిక బద్ధంగా వినియోగించకుండా దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు చేపట్టటం ఒక చరిత్ర అన్నారు.. పేద,మధ్య తరగతి వర్గాలకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు
పిల్లలు బాగా చదువుకునేందుకు ప్రోత్సహించాలని ఉద్దేశంతో తనకు తెలిసిన మిత్రులతో మాట్లాడి అమ్మ ఫౌండేషన్ ద్వారా మరి నియోజకవర్గంలోని బోనకల్, ఎర్రుపాలెం మండలాలలో ఈ ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని మొలుగుమాడు వద్ద కట్టలేరు కాలువ మరమ్మత్తులకు రూ.3650 లక్షలతో భూమి పూజ చేశారు. మరి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఆయన వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,డిప్యూటీ కలెక్టర్, వివిధ హోదాలో ఉన్న అధికారులు, జిల్లా మండల అధికారులు,సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు

# నిరంతర ప్రజా పోరాటాలకు ప్రతీక సిఆర్

## వర్ధంతి సభలో బాగం



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : భారతదేశంలో నిరంతర ప్రజా పోరాటాలకు ప్రతీకగా సిపిఐ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) నిలిచారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. జమీందారి కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి తుదిశ్వాస వరకు పేదల పక్షాన పోరాడిన యోధుడన్నారు. చంద్ర రాజేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాల పాటు సిపిఐ జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సిఆర్ చారిత్రాత్మక పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. పోరాటాల ఫలితంగా దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందన్నారు. ఇప్పుడు పాలకులు కేవలం కార్పొరేట్ల గురించి, సంపన్న వర్గాల గురించి మాత్రమే ఆలోచిస్తున్నాయని అందుకే ప్రపంచలో నాల్గవ రాజకీయ ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదిగిందని చెబుతున్న దారిద్ర్య రేఖకు దిగువన బతుకుతున్న వారి సంఖ్య అదే రీతిలో పెరుగుతుందన్నారు. ఒక పక్క మతోన్మాదం, మరో పక్క పెరిగిన ఆర్థిక అసమానతలు దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టుగా మారాయని హేమంతరావు తెలిపారు. ప్రజల పక్షాన సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజా -సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ కార్యాచరణ ఉండాలని హేమంతరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, ఎస్కె సైదా, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఏప్రిల్ 09**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై తగిన చర్యలను చేపడుతున్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉందని ఆయన తెలిపారు. వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగంతో డ్రైవింగ్ చేయడమే ఈ ప్రమాదాలకు కారణమని ఆయన పేర్కొన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్లు రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరిష్కారాలను కనుగోనాలని ఆయన ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించి, వారాంతర "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దీనిలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు.ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజల ప్రాణాలను రక్షించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సురక్షిత రహదారులను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని సిఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధారణ కార్యక్రమం కాదని, ఇది పలు శాఖల సమన్వయంతో కూడిన సమగ్ర చర్య అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా పాదచారులు , ద్విచక్ర వాహనదారులే బాధితులవుతున్నారని, దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల్లో రోడ్డు భద్రత చర్యల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు కూడా తెలిపారు.కార్యక్రమ షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి:ఏప్రిల్ 13: గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు.ఏప్రిల్ 14: అంబేద్కర్ జయంతి సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద రోడ్డు భద్రత ప్రమాణం చేయించడం. ఏప్రిల్ 15: "చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే" నాలుగేళ్లకు పైబడిన పిల్లలకు సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు. ఏప్రిల్ 16: ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు హెల్మెట్ , సీట్ బెల్ట్ వినియోగాన్ని ప్రోత్సహించడం, అలాగే సోషల్ మీడియాలో అవగాహన సందేశాలు, ఫోటోలు పంచుకోవడం.ఏప్రిల్ 17: ప్రమాదాల అనంతరం తక్షణ సహాయం మెరుగుపరచడానికి "గోల్డెన్ అవర్" అత్యవసర స్పందన శిక్షణ కార్యక్రమాలు. ఏప్రిల్ 18: ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు ప్రవర్తనా మార్పు, ట్రాఫిక్ నియమాల పాటించడంపై దృష్టి.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, సిఐపిఆర్ ప్రియాంక, జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లు మరియు పోలీస్ కమిషనర్లు పాల్గొన్నాంమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో హాజరైనారు.

## సూర్యాపేట జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పోలోజు మహేష్ చారి



**సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 9 మీడియా టుడే-:**
సూర్యాపేట జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పోలోజు మహేష్ చారి నీ నియమిస్తూ గురువారం నాడు హైదరాబాదులోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ లు పోలోజు మహేష్ చారి నీ బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నూతనంగా నియమాకమైన పోలోజు మహేష్ చారి మాట్లాడుతూ జిల్లాలో బీసీ సంఘ బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు నా నియమకని సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ కు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ల సతీష్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బిసి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చివరాల సీతారామయ్య చారి కి కృతజ్ఞతలు తెలిపారు

## దగడపల్లి గ్రామంలోక్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై రామన్ గౌడ్



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 9**
చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలను మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామన్ గౌడ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని సూచించారు. గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యత కూడా పెరుగుతుందని అన్నారు.ఈ క్రికెట్ పోటీలకు మొదటి బహుమతిగా రూ. 2016, రెండవ బహుమతిగా రూ. 1516 నగదు బహుమతులను గెలుపొందిన వారికి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం క్రీడాకారులు ఎస్సై రామన్ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ గంగాధర్, శ్యామ్, రామకృష్ణ, శ్రీమంతుడు, శంకర్, సాయి, అరవింద్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విచక్షణా రహితంగా

# చితక బాదిన ఉపాధ్యాయురాలు

**ఉపాధ్యాయురాలి పై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 09**
జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. హోంవర్క్ చేయలేదన్న కోపంతో ఓ ఉపాధ్యాయురాలు రెండో తరగతి చదువుతున్న విద్యార్థినిపై కర్రతో విచక్షణారహితంగా చితక బాదింది. పోలీసుల తెలిపిన కథనం ప్రకారం.. జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎండీ గౌస్ ఖాన్ కుమార్తె ఎండీ సోఫియా (9) స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతోంది. కాగా, పాఠశాలలో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయురాలు కుక్కట్ల రజిత, సోఫియా సరిగ్గా రాయడం లేదని మరియు హోంవర్క్ పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో విద్యార్థినిని కర్రతో కొట్టడంతో సోఫియా వీపు, నడుము భాగంలో తీవ్రంగా కమీలిన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న విద్యార్థిని తండ్రి గౌస్ ఖాన్ తంగళ్ళపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ స్పందిస్తూ.. ఉపాధ్యాయురాలు కుక్కట్ల రజితపై కేసు నమోదు చేసి ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామని వెల్లడించారు. చిన్నారిపై ఉపాధ్యాయురాలు ప్రదర్శించిన తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలకు విసిగి వేసారిన ప్రజలు
- ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ
- ఏప్రిల్ 19న ఖమ్మంలో మినీ ప్లీనరి- హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్ రావు





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దాటికి తట్టుకోలేక అధికార పార్టీ సస్పెండ్ చేసే స్థాయికి దిగజారిందని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు నెరవేర్చ లేక బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన పనులను తమ పనులుగా చూపించుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నారు.గత ఎన్నికల్లో వ్యక్తిత్వ హననం చేసి రెండు మూడు రోజులు ముందుగా వచ్చి అధికారం లోకి వచ్చారు.కేసీఆర్ మీద నా మీద చెడు ప్రచారం చేసి పబ్బం గడుపుకున్నారు నిజం నవాబ్ కాలంలో ఖాసీం రిజ్వి లాగా పాలించారు అన్నారు.ఇప్పుడు వెలుగుమట్లను గాజాగా చేశారని దుయ్యబట్టారు. మట్టి గుట్టలు అమ్ముకున్నాడని ఎన్నో నిందలు వేశారు మరి ఇప్పటి వరకు ఏమి నిరూపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గుట్టలన్ని మాయం అయ్యాయి దానికి ఏమి సమాధానం చెపుతారు అని డిమాండ్ చేసారు. మన రాష్ట్రంలో చేసింది ఏమి లేదు కేరళ వెళ్ళి నేను మీకు అండగా ఉంటా అన్న రేవంత్ రెడ్డికి కేరళ సీఎం పినరాయి విజయన్ గట్టి బుద్ధి చెప్పారు. మన ఖమ్మం వెలుగుమట్ల ఇళ్ళు కూల్చడం దారుణం అని విజయన్ ట్విట్టర్ లో కూడా పోస్ట్ చేశారు. 1/70 లో ఉన్న భూములు కూడా మంత్రులు ఎలా కొనుకొన్నారు.హైదరాబాద్ చుట్టూ భూములు పేదలను పెద్దవారిని ఎవరిని వదలకుండా రౌడీలతో బెదిరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ళు అయింది వచ్చి ఒరగబెట్టింది ఏమి ప్రజలకు అర్ధం అయింది..వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే..అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టేకులపల్లి మాజీ సొసైటీ అధ్యక్షుడు బీరెడ్డి నాగచంద్రారెడ్డి ,కార్పొరేటర్ మక్బుల్,దండా జ్యోతిరెడ్డి,పల్లా రోజ్లీనా ,కూరాకుల వలరాజు,బుర్రి వెంకటేశ్వర్లు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం, ౦ండల అధ్యక్షుడు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పిన్ని కోటేశ్వరరావు,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,పోట్ల శ్రీకాంత్,సిరిపురపు సుదర్శన్,ఎర్రా అప్పారావు,కోప్పర నరసిం హారావు, వల్లభనేని రామారావు,నగర మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్,ప్రచార కార్యదర్శి షకీనా,సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పెంట్యా,మూర్తి,మాటేటి కిరణ్,ధనలక్ష్మి, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 9, 2026:**
సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్.పి.జి. సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే 'డీమ్డ్ పర్మిషన్ గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్/లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పి.ఎన్.జి., ఎల్.పి.జి. మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల 4వ రోజు బిక్షాటన



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 9 2026:**
మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను కొత్త టెండర్ పిలిచి కార్మికులందరినీ వీధుల్లోకి తీసుకోవాలని ఎస్ సి కె ఎస్ సి ఐ టి యు ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం 4వ రోజు పాల చెట్టు ఏరియాలో సెక్యూరిటీ గార్డులతో భిక్షాటన చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్సీ కేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ.220 కుటుంబాలను రోడ్డుపాలు చేయడం అంటే పట్టణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయటమే కొత్త ఉద్యోగాలు కల్పించారు, ఉన్న ఉద్యోగాలు ఊడుతుంటే మాట్లాడరు ఇదే నా పాలకుల తీరు అని అన్నారు.220 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలను రోడ్డు పాలు చేయడం అంటే మందమర్రి పట్టణ ఆర్థిక వ్యవస్థ పై దెబ్బ కొట్టడమే అవుతుందని హెచ్చరించారు. పాలకులు కొత్త పరిశ్రమలు తెచ్చి, కొత్త ఉద్యోగాలను సృష్టించి ఉపాధి కల్పించాల్సింది పోయి, ఇప్పుడు ఉపాధి చేస్తున్న కార్మికులు ఉపాధి పోయి రోడ్డుపాలు అవుతుంటే కూడా కనీసం స్పందించకపోవడం ఈ కార్మిక వర్గానికి పాలకులు ఇస్తున్న విలువేంటో అర్థమవుతుందని తెలిపారు. 220 మంది ఉపాధి ఈ పట్టణానికి, ఈ పట్టణంలో జీవిస్తున్న అనేకమంది చిరు వ్యాపారులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించే విధంగా మారుతున్న పాలకులు స్పందిం చకుంటే ప్రజలు, కార్మికులు ఎవరికి తమ గోడును చెప్పుకో వాలనారు. ఓట్లేసి గెలిపిం చిన ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటే పాలకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు. సింగరేణి యాజమాన్యం సైతం గత 12 సంవత్స రాలుగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఒక్కసారిగా రోడ్డుపాలు చేయడం దీనిపై ఇప్పటివరకు స్పందించకపోవడం ఎంతవరకు సబబు. ఇప్పటికైనా ప్రజా పాలకులు, సింగరేణి యాజమాన్యం స్పందించి సమస్యకు పరిష్కారం చూపించే విధంగా, తిరిగి కార్మికులను విధులకు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజల మద్దతుతో ప్రజా పోరాటంగా మలిచి ఉధృతంగా వస్తామని హెచ్చరిస్తున్నామానరు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జెపి కాలనీ డివిజన్ పరిధిలోని MG రోడ్డులో పర్యటించిన

# తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

## స్థానిక సమస్యల పరిశీలన

**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 9 :**
జెపి కాలనీ డివిజన్ పరిధిలోని పటాన్ చెరువు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు. జెపి కాలనీ డివిజన్ లోని వీ+ రోడ్డులో గల డ్రైనేజ్ జామ్ కావడం వల్ల మురుగు నీరు ఇంట్లోకి వస్తుందని తెలియజేయగా గురువారం ఉదయం వీ+ రోడ్డులోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలో చెత్తా చెదారం పేరుకుపోవడం వల్ల కొన్ని చోట్ల డ్రైనేజీ జామ్ అవ్వడంతో మెట్టు కుమార్ యాదవ్ +నవీజ సిబ్బందితో పూడిక తీత పనులు చేయించారు. అనంతరం కాలనీవాసులతో మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ పదవిలో లేకపోయినా ప్రజలకు ఇబ్బంది కలగకూడదని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

# వేపూరి చిట్టెమ్మ ప్రథమ వర్ధంతి

## ఘనంగా నివాళులర్పించిన నడిగూడెం ప్రెస్ క్లబ్ సభ్యులు




**నడిగూడెం, ఏప్రిల్ 9 (మీడియా టుడే):-**
కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అత్తగారైన వేపూరి చిట్టెమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నడిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సర్పంచి దున్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మందుల రాంబాబు, కుంచం ఉపేందర్, ఏనుగుల వంశీ, చారాల వెంకటాచారి, పులి లక్ష్మణ్, తంగేళ్ల లింగయ్య తదితరులు పాల్గొని చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# దాతలు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సహకారంతో చలివేంద్రం ఏర్పాటు



**ఖమ్మం ఏప్రిల్ 9 (మీడియా టుడే)**
ఖమ్మం నగరం: ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ప్రజలకు తాగునీటితో పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా ఈసేవా కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి పగడాల నాగేశ్వరరావు, మోహన్ మజ్జిగ సరఫరాకు ఉదారంగా సహకారం అందించారు. వారి సహకారంతో మజ్జిగ పంపిణీ విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఖమ్మం వాలంటీర్స్ వారు సహకరించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, శ్రావణి కూడా వారి సేవలను ప్రశంసించారు. ప్రజల సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.
ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఖమ్మం వాలంటీర్స్

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 9, 2026:**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.